జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 3 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 277 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, విశేషం: సంకటహర చతుర్థి, సూర్యోదయం: 5:30 । సూర్యాస్తమయం: 6:33 , చంద్రోదయం: 9:08 । చంద్రాస్తమయం: 8:04 , తిథి: బహుళ తదియ ఉ. 8:53 వరకు, తదుపరి చవితి, నక్షత్రం: శ్రవణం ఉ. 10:16 వరకు, తదుపరి ధనిష్ఠ, యోగం: విష్కంభం సా. 4:12 వరకు, తదుపరి ప్రీతి కరణం: భద్ర ఉ. 8:53 వరకు, తదుపరి బవ రా. 9:14 వరకు, తదుపరి బాలవ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# రోడ్ల అభివృద్ధి కోసం రోడ్లు పాలు కావాలా?



నాడు రింగ్ రోడ్డు కోసం పొలాలు కోల్పోయాము నేడు రోడ్డు అభివృద్ధి కోసం ఇల్లు కోల్పోవాలా

మల్లంపేట్ మాస్టర్ ప్లాన్ రోడ్డును ఓపెన్ చేయాలి

నిరుపేదల ఇళ్లను కూల్చి రోడ్డు విస్తరణ చేయొద్దంటూ రోడ్డుపై ధర్నాకు దిగిన మల్లంపేట వాసులు

# ఇరుకు సందులో అక్రమంగా ఐదు అంతస్తులు

ఆల్విన్ కాలనీ శివనగర్ లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

అనుమతులు ఒకలా... నిర్మాణాలు మరోలా...

అక్రమంగా 4 నుండి 5 అంతస్తులు

అందాల్సినవి అందితే ఆ ప్రక్కకే రాని అధికారులు.

అందినకాడికి దండుకుంటున్న అవినీతి తిమింగలాలు

నిర్భయంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారలు





# బీఎల్ఓల రోదన పట్టించుకోరా!

**తాండూరు, జులై 2 (ప్రజా జ్యోతి):-** ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించే బూత్ లేవల్ ఆఫీసర్లు అదే (బీఎల్ఓ)లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్ సర్వేలో కీలకపాత్ర పోషించేందుకు బాధ్యతలు అప్పగించారు. ఏమాత్రం కుటుంబ పోసినకు సరిపోని వేతనంతో పనిచేస్తున్నారు బి ఎల్ వోలు. నామమాత్రంగా ఉంటూ, పనిభారం మాత్రం రోజురోజుకూ పెరిగిపోతోందని వాపోతున్నారు. తాండూరు నియోజకవర్గంలోని అంగన్వాడి కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న టీచర్లకు బీఎల్ఓల బాధ్యతలు అప్పగించారు దీంతో వారి పరిస్థితి దయనీయంగా మారిందనే చెప్పొచ్చు. ప్రతినెల ప్రభుత్వం అందిస్తున్న వేతనం మాత్రం అత్యంత తక్కువ కేవలం రూ. 13,000 వేల గౌరవ వేతనం ఇస్తారు కానీ వీరికి అప్పగించే పనులు మాత్రం లెక్కలేనన్ని. ఓటరు జాబితా సవరణ, ఇంటింటి తిరిగి సర్వే చేయడం, కొత్త ఓటర్ల నమోదు చేయడం , మరణించిన వారి పేర్లు తొలగింపు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వరకు అన్నీ బీఎల్ఓలే చేయాలి. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కోసం ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు స్కూల్/అంగన్వాడీ డ్యూటీ చేసి, మళ్లీ ఇంటింటికి తిరగాలి. దీంతో కుటుంబాన్ని పట్టించుకునే టైం ఉండట్లేదని పలువురు బిఎల్వోలు ( అంగన్వాడీ టీచర్లు ) ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రాజకీయ ఒత్తిళ్లతో తికమక**

ఎన్నికలు దగ్గరపడుతుండ దంతో రాజకీయ పార్టీల నేతలు బీఎల్ఓలపై ఒత్తిడి తెస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మా పార్టీ వాళ్ల పేర్లు చేర్చు, ప్రత్యర్థి పార్టీ వాళ్ల పేర్లు తీసేయ్ అనేల బెదిరింపులకు దిగుతున్నారని సమాచారం కూడ ఉందని చెప్పొచ్చు. అధికార

**వేతనం తక్కువ, కష్టాలు ఎక్కువ**

**రాజకీయ ఒత్తిళ్లతో నలిగిపోతున్న బూత్ లేవల్ ఆఫీసర్లు**

**రాజకీయ లబ్ధి కోసం బిఎల్ఏల ఏర్పాటు**

**తాండూరు నియోజకవర్గంలో బీఎల్ఓల దుస్థితి**

**అటు అధికారులు, ఇటు రాజకీయ నేతల ఒత్తిడితో తికమక**

యంత్రాంగం ఒకవైపు టార్గెట్లు పెడుతుంటే, రాజకీయ నేతలు మరోవైపు ఒత్తిడి చేయడంతో బీఎల్ఓలు ఏం చేయాలో కూడ పాలుపోక తికమక పడుతున్నారు. బి"మేం నిబంధనల ప్రకారం చేస్తే నేతలు బెదిరిస్తారు, వాళ్లు చెప్పినట్టు చేస్తే అధికారులు చర్యలు తీసుకుంటారు ఏమి చేయాలో అర్థం కావడం లేదు అని అని వాపోయారు.గ్రామాల్లో, పట్టణాల్లో ఇదే దుస్థితి కనిపిస్తుంది.

గ్రామాల్లో అయితే పంచాయతీ కార్యదర్శులకు బి ఎల్ వో బాధ్యతలు అప్పగించగా పట్టణాల్లో మాత్రం అంగన్వాడీ టీచర్లకు బీఎల్ఓ బాధ్యతలు అప్పగించారు. వీరికి అసలే సొంత శాఖ పనులు తలకు మించిన భారంగా ఉంటాయి. దానికి తోడు బీఎల్ఓ డ్యూటీ అదనపు భారంగా మారింది. సొంత డ్యూటీ చేసుకుంటూ బీఎల్ఓ పని చేయడం కత్తిమీద సాములా మారింది. నిలకడ లేని రోజులు గడుపుతూ సెలవు రోజుశ్రీశ్రీశీ కూడా సర్వేకి వెళ్లాల్సి వస్తోంద అని ఓ అంగన్వాడీ టీచర్ తన ఆవేదనను వెలిబుచ్చారు.

**బీఎల్ఓల ప్రధాన డిమాండ్లు**

గౌరవ వేతనాన్ని కనీసం రూ. 18,000 కి పెంచాలి.



రాజకీయ ఒత్తిళ్ల నుండి రక్షణ కల్పించాలి. బెదిరించే వారిపై కేసులు పెట్టాలని తమకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. సర్వే కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలి లేదా టి ఎ , డి ఎ ఇవ్వాలన్నారు. పని దినాల్లో సొంత శాఖ డ్యూటీ నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బీఎల్ఓల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో విధులు బహిష్కరిస్తామని బీఎల్ఓలు హెచ్చరిస్తున్నారు.

# ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి**

**సిద్దాపూర్,కోడిచెర్ల,కోడిచెర్ల తాండ,వైఎం తాండ లో ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్స్యూ రివిజన్ లో**

**మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,సర్పంచులు బాసు నాయక్,కొర్ర శాంతి విష్ణు నాయక్**



**కొత్తూర్ జులై 02 (ప్రజా జ్యోతి)** ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు.కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ పరిధిలోని చింత గట్టు తాండ,కోడిచెర్ల,కొడిచెర్ల తాండ, వైఎం తాండలలో జరుగుతున్న ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా సర్పంచులు బాసు నాయక్,కొర్ర శాంతి విష్ణు నాయక్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం–6 స్వీకరించి,ఓటరు జాబితాలో మార్పులు,చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని బి ఎల్ ఓ కి సూచించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని,ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందని,ఎస్ఆర్ఐ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు.అడ్రస్ మార్పు, కరెక్షన్ల కోసం ప్రజలు ఫారం–6,7,8లను తమకు అందజేయవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ఎంతో ముఖ్యమని ఈ బాధ్యతను ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొడచెర్ల చంద్రశేఖర్ రెడ్డి,సిద్దాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్కే కాజా,కొడచర్ల తాండ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాము నాయక్,వైఎం తాండ గ్రామ కమిటీ అధ్యక్షుడు సంతోష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరుకు సందులో అక్రమంగా ఐదు అంతస్తులు

**ఆల్విన్ కాలనీ శివనగర్ లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు**

**అనుమతులు ఒకలా... నిర్మాణాలు మరోలా...**

**అక్రమంగా 4 నుండి 5 అంతస్తులు**

**అందాల్సినవి అందితే ఆ ప్రక్కకే రాని అధికారులు.**

**అందినకాడికి దండుకుంటున్న అవినీతి తిమింగలాలు**

**నిర్భయంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారులు**

**కూకట్ పల్లి, జూలై 02 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి, మూసాపేట్, ఆల్విన్ కాలనీ సర్కిళ్ల పరిధిలో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. అక్రమ నిర్మాణదారులు అనుమతులు ఒకలా తీసుకుని నిర్మాణాలు మరోలా చేపడుతున్న అధికారులు ఆక్రమార్జనకు అలవాటు పడి ఆ పక్కకు కూడా చూడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అన్నింటికీ అందుబాటులో ఉండటంతో పాటు దిన దినాభివృద్ధి చెందుతున్న కూకట్ పల్లిలో నివసించడానికి ఎక్కువ మంది ఆసక్తి చూపడంతో ఇక్కడ ఇళ్లకు భారీగా డిమాండ్ పెరిగింది. ఈ డిమాండ్ ను డబ్బు చేసుకోవడం కోసం అక్రమ నిర్మాణదారులు పోటీపడుతున్నారు. దీంతో అక్రమ నిర్మాణదారులు అధికారులను లోపర్చుకుని, అనుమతులు లేకున్న 4 నుంచి 5 అంతస్తులు నిర్మిస్తున్నారని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. ఆల్విన్ కాలనీ శివనగర్ అంగన్వాడి కేంద్రం లైన్లో ఇరుకు సందులో ద్విచక్ర వాహనాలు తప్ప మరే వాహనము వెళ్లలేని చిన్న దారిలో అక్రమంగా యదేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం నిర్మిస్తున్నప్పటికీ అధికారులు ఆ పక్కకు కూడా చూడకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుంది. ఒకవేళ ఎవరైనా అధికారుల దృష్టికి తీసుకువస్తే తమకు ఆ విషయం తెలియదని, విచారణ చేపిస్తామని తప్పించుకోవడం విమర్శలకు తావిస్తోంది. కూకట్ పల్లి టౌన్ ప్లాన్ విభాగంలో పూర్తిస్థాయిలో అధికారగణం ఉన్నప్పటికి కూకట్ పల్లి లో యదేచ్ఛగా 4 నుంచి 5 అంతస్తులు నిర్మిస్తున్న తమ దృష్టికి రాలేదని అధికారులు నిర్లక్ష్య ధోరణి హాస్యస్పదంగా ఉంది. అక్రమ నిర్మాణాల దారుల వద్ద అధికారులు అందిన కాడికి దండుకుని ఆ పక్కకు సైతం వెళ్లడం లేదనే విమర్శలు స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సామాన్యునిపై అన్ని చట్టాలు ప్రయోగించే అధికారులు బడా బాబుల అక్రమ నిర్మాణాలకు రాజమార్గం చూపిస్తున్నారని స్థానికులు



ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కూకట్ పల్లి, మూసాపేట్, ఆల్విన్ కాలనీ సర్కిళ్ల లోని అవినీతి అధికారుల పై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్ల అభివృద్ధి కోసం రోడ్లు పాలు కావాల?

**నాదు రింగ్ రోడ్డు కోసం పొలాలు కోల్పోయాము నేడు రోడ్డు అభివృద్ధి కోసం ఇల్లు కోల్పోవాలా**

**మల్లంపేట్ మాస్టర్ ప్లాన్ రోడ్డును ఓపెన్ చేయాలి**

**నిరుపేదల ఇళ్లను కూల్చి రోడ్డు విస్తరణ చేయొద్దంటూ రోడ్డుపై ధర్నాకు దిగిన మల్లంపేట వాసులు**




**కుత్బుల్లాపూర్, జూలై 2: ప్రజా జ్యోతి** మల్లంపేట్ మాస్టర్ ప్లాన్ రోడ్లను వెంటనే ఓపెన్ చేయాలని, నిరుపేదల ఇళ్లను కూల్చి రోడ్డు విస్తరణ చేపట్టవద్దని డిమాండ్ చేస్తూ మల్లంపేట్ వాసులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, గతంలో ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం కోసం వందల ఎకరాల భూములను కోల్పోయిన మల్లంపేట్ ప్రజలు ప్రస్తుతం కొత్త రోడ్ల నిర్మాణం, మాస్టర్ ప్లాన్ రోడ్ల విస్తరణ పేరుతో మరోసారి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాస్టర్ ప్లాన్ రోడ్డు విస్తరణలో భాగంగా పేద ప్రజల ఇళ్లు, నిర్మాణాలను తొలగించడం వల్ల నిరుపేద కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయని తెలిపారు. మరోవైపు ఆంటీలియా, జేఎన్ఎం, మోడీ బిల్డర్స్‌కు చెందిన విల్లా ప్రాజెక్టులు, వెంచర్లు, గేటెడ్ కమ్యూనిటీల కారణంగా మల్లంపేట్ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే సంప్రదాయ రహదారులు మూసివేయబడ్డాయని ఆరోపించారు. దీంతో మల్లంపేట్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు రాకపోకల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో పేదల ఇళ్లను కూల్చివేసి రోడ్ల విస్తరణ చేపట్టడం నిరుపేదలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.
మాస్టర్ ప్లాన్ రోడ్డును వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, మూసివేసిన రహదారులను తెరిచి ప్రత్యామ్నాయ మార్గాలను కల్పించాలని ప్రభుత్వాన్ని, సంబంధిత శాఖల అధికారులను స్థానికులు కోరారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే సమయంలో నిరుపేద ప్రజల జీవనోపాధి దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# జెడ్పీహెచ్ఎస్ షాపూర్ నగర్ పాఠశాలను సందర్శించిన తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యురాలు జ్యోత్స్న శివారెడ్డి



**కుత్బుల్లాపూర్ జూన్ 2(ప్రజాజ్యోతి)** తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యురాలు శ్రీమతి జ్యోత్స్న శివారెడ్డి జెడ్పీహెచ్ఎస్ షాపూర్ నగర్ పాఠశాలను సందర్శించారు తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యురాలు శ్రీమతి జ్యోత్స్న శివారెడ్డి కుత్బుల్లాపూర్ మండలంలోని జెడ్పీహెచ్ఎస్ షాపూర్ నగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా సి యు ఆర్ ఈ నిధులతో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు.
పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సి యు ఆర్ ఈ నిధులతో చేపడుతున్న పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్, స్కావెంజర్ నిధులు, సి యు ఆర్ ఈ నిధులు, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం వంటి కార్యక్రమాలు అమలవుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సంక్షేమం గణనీయంగా మెరుగుపడుతున్నాయని ఆమె పేర్కొన్నారు.
ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని తెలిపారు.

# కేఎల్‌హెచ్ కు 'ఇన్‌స్టిట్యూషనల్ ఎక్సలెన్స్ అవార్డు'




**హైదరాబాద్, జూలై 02 (ప్రజా జ్యోతి) :** సామాజిక సేవ, సమాజాభివృద్ధి కార్యక్రమాలు, మానవతా సేవల్లో విశిష్ట కృషి చేసినందుకు కేఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్‌కు పి.వి.నరసింహారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతిష్ఠాత్మక 'ఇన్‌స్టిట్యూషనల్ ఎక్సలెన్స్ అవార్డు'ను ప్రదానం చేసిందని కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు కొనేరు లక్ష్మణ్ హవిష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డా.ఎల్.కోటేశ్వరరావు తోకలసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు, ఆరోగ్య అవగాహన, పరిశుభ్రత, విద్యా విస్తరణ, పర్యావరణ పరిరక్షణ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలోని సామాజిక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు ఈ గుర్తింపు లభించిందని తెలిపారు. విద్యార్థులను సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు.

# విద్యార్థుల చదువుకు రోటరీ క్లబ్ చేయూత

**85 మంది విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ**

**దాతల సేవలు చిరస్మరణీయం**

**ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇలియాస్**



**చేవెళ్ల జూలై 02(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు అండగా రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ నిలిచింది. గురువారం ఊరెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 8, 9, 10వ తరగతులకు చెందిన 65 మంది, ప్రాథమిక పాఠశాల 5వ తరగతికి చెందిన సుమారు 20 మంది విద్యార్థులకు విద్యా కిట్లను పంపిణీ చేశారు. సుమారు రూ.1,000 విలువ చేసే ఒక్కో కిట్‌లో నోటు పుస్తకాలు, జ్యామెట్రీ బాక్స్, పెన్నులు, పెన్సిళ్లు, టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్, గొడుగు సహా 14 రకాల వస్తువులు ఉన్నాయి. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ అధ్యక్షుడు చక్రవర్తి రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందన్నారు. వారు మట్టిలో మాణిక్యాల్లాంటి వారని కొనియాడారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకుండా అవసరమైన సహకారం అందించేందుకు రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని కార్యదర్శి వెంకటరెడ్డి తెలిపారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదగిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ.. దాతల సేవలు చిరస్మరణీయమని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి రోటరీ క్లబ్ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. గత విద్యా సంవత్సరంలోనూ పాఠశాలకు అందించిన సహాయాన్ని ఎప్పటికీ మరువలేమని తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్ ప్రతినిధులు పాఠశాలలలోని మూత్రశాలలు, మరుగుదొడ్లను పరిశీలించారు. వాటి పునర్నిర్మాణానికి అవసరమైన అంచనాలను సిద్ధం చేసి పంపించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. దాతల సహకారంతో మరుగుదొడ్ల పునర్నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు బాలామణి, సువర్ణ, రోటరీ క్లబ్ సర్వీస్ డైరెక్టర్ అభిషేక్ రెడ్డి, పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ నాగరాజు, సభ్యులు డాక్టర్ రామరాజు, దేవేందర్ రెడ్డి, భానుప్రకాశ్, హనుమంత్ రెడ్డి, సుభాష్‌తో పాటు ఉపాధ్యాయులు మహమ్మద్ అక్బర్, కృష్ణప్రకాశ్ రెడ్డి, రాఘవేందర్, ప్రవీణ్, చాముండేశ్వరి, నర్మదా, ప్రసన్నలక్ష్మి, వల్లి కుమారి, వెంకటేశం, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం డివిజన్ కమిటీ అధ్యక్షుల నియామకం

**టీజీపీసీసీ చీఫ్ ఆదేశాలతో ప్రకటించిన పరమేశ్వర్‌రెడ్డి**



Mobile: 9000333666
Phone: 040-24602484
24603718, 24602383
E-mail: bommaamahesh@gmail.com

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad-500001.

B. MAHESH KUMAR GOUD M.L.C.
President

20 June, 2026

ORDER

In consultation with Shri THOTAKURA VAJRESH YADAV, President, **Medchal Malkajgiri** District Congress Committee, the proposals for the appointment of **Division Presidents** in **Uppal** Assembly Constituency of **Medchal Malkajgiri** District has been approved, with immediate effect.

| Sl. No. | No. & Name of the Division | Name of the President |
|---|---|---|
| 1 | 13-Vampuguda | Shri Kavali Anup Raj Yadav |
| 2 | 14-Kapra | Shri T.Srihari |
| 3 | 15-Dr.A.S.Rao Nagar | Shri Keshetty Prasad |
| 4 | 16-Kushaiguda | Shri Koukutla Prakash Reddy |
| 5 | 17-Cherlapally | Shri Bodiga Prabhu Goud |
| 6 | 18-Sakthi Sai Nagar | Shri Vadlakonda Krishna |
| 7 | 19-H.B.Colony | Shri Polipaka Anjaneyulu |
| 8 | 20-Mallapur | Shri Jameela Begum |
| 9 | 21-Nacharam | Shri Nuthalakanthi Raju |
| 10 | 22-HMT Nagar | Shri Varakala Mahesh Yadav |
| 11 | 23-Chilukanagar | Shri Nallavelli Mahender Mudhiraj |
| 12 | 24-Beeragadda | Shri Akiti Agam Reddy |
| 13 | 25-Habsiguda | Shri Kandi Sravan Kumar Reddy |
| 14 | 26-Ramanthapur | Shri Peddiraju Sandeep Kumar |
| 15 | 27-Venkat Reddy Nagar | Shri Naam Raji Reddy |
| 16 | 28-Uppal | Shri Eega Anjaneyulu Mudhiraj |

We sincerely hope and trust you will strengthen the Congress party by striving hard and put in every nerve to build up the organization from gross-root level.

(B. MAHESH KUMAR GOUD, MLC)
President, Telangana Pradesh Congress Committee

**ఉప్పల్,జులై 2, (ప్రజా జ్యోతి)** ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను ఆ పార్టీ నియోజకవర్గం ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ప్రకటించారు.మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తో సంప్రదించి ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో డివిజన్ అధ్యక్షుల నియామకాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ ఆమోదించారు. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వచ్చేలా ఆదేశాలు జారీ చేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తారని, పార్టీని పటిష్ఠంగా నిర్మించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి కోరారు

# అక్క... అమ్మ ఎక్కడ?

**అనాథల మారిన ఇద్దరు అక్క చెల్లెళ్లు**

**23 రోజులుగా తల్లి అదృశ్యం- ఆచూకీ కోసం చిన్నారుల ఆవేదన**

**దిక్కుతోచని స్థితిలో ఇద్దరు అక్క చెల్లెలు**





**బషీరాబాద్ జులై 2 ప్రజాజ్యోతి** అక్క అమ్మ ఎక్కడ అంటూ చిన్న చెల్లెలు అమాయకంగా అడిగే ప్రశ్నలు సమాధానాలు చెప్పలేక అక్క కన్నీటి పర్వతం అవుతుంది తల్లి కోసం ఎదురుచూస్తున్న ఇద్దరి చిన్నారులు దిక్కుతోచని స్థితిలో రోజులు గడుపుతున్నారు వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన ఎనుముల మహేశ్వరి (మైసమ్మ) చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయింది, గత కొన్ని రోజుల క్రితం భర్త కూడా మరణించడం జరిగింది. యధావిధిగా గ్రామంలోనే గ్రామపంచాయతీలో కార్మికులుగా (శానిటేషన్ ) విధులు నిర్వహిస్తుండేది. అక్కడ విధులు మానేసి శంకర్పల్లి, వికారాబాద్, కూలి పనులకు వెళ్ళేది, గత నెల 8వ తేదీన కూలి పనుల నిమిత్తం వికారాబాద్ శంకర్పల్లి కూలి పనులకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు ఆమె కనిపించకుండా పోయిన రెండు మూడు రోజులకు వారి అన్న ఎనుముల వీరప్ప గమనించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. బంధువుల దగ్గర, వికారాబాద్, శంకర్పల్లి, లింగంపల్లి, అక్కడక్కడ ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లేదని వారన్న తెలపడం జరిగింది, వారి అమ్మ లేకపోవడంతో ఇద్దరి చిన్నారులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. మా అమ్మను వెతికి మాకు అప్పగించండి అంటూ అధికారులను, పోలీసులను వేడుకుంటున్నారు. తల్లి లేక ఇద్దరు అక్క చెల్లెలు అనాథ లాగా జీవనం సాగిస్తుండగా మహేశ్వరి ఆచూకీ తెలిపిన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులైనటువంటి వారి అన్న వీరప్ప గ్రామస్తులు కోరుతున్నారు. పోలీస్ అధికారులు కూడా అదృశ్యమైన మహేశ్వరి ఆచూకిని వెంటనే తెలపాలని వారి కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు పోలీస్ అధికారులు కోరుచున్నారు. పోలీస్ అధికారులు కూడా మహేశ్వరి ఎక్కడ తిరుగుతుంది ఏ ప్రాంతంలో ఉండేది అని సీసీ పూటేజీ తోటి ప్రయాణికులను, రైల్వే మార్గాల ఇతర ఆధారాలపై ప్రత్యేక నిఘ పెడుతున్నామని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ ఘటన జీవన్గి గ్రామంలో విషాదాన్ని నింపింది.

# లాల్‌సింగ్ తండాలో ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృత అవగాహన



**పరిగి, జూలై 02 (ప్రజాజ్యోతి):**వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని లాల్‌సింగ్ తండా గ్రామపంచాయతీలో గురువారం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ల జాబితా నమోదు ప్రక్రియపై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటరు జాబితా సవరణ, నమోదు ప్రక్రియ, అవసరమైన పత్రాల వివరాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ఫారాలను పంపిణీ చేసి, వాటిని సక్రమంగా నింపే విధానంపై సూచనలు అందించారు. ప్రతి అర్హులైన పౌరుడు ఓటరుగా నమోదు కావాలని, ఓటరు జాబితాలో పేర్లు, వివరాలు సరిచూసుకొని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని అధికారులు సూచించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్, బీఎల్ఓ దేవ్‌సింగ్ నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి వరుణ్‌కుమార్, బీఎల్ఓ అంజమ్మ, బీఎల్ఏ వినోద్‌కుమార్, గురు శ్రీను బ్రిక్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్‌సింగ్ నాయక్, వార్డు సభ్యురాలు చంప్లిబాయి, తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా కాశీంపూర్ గ్రామాన్ని సందర్శించిన తాండూర్ ఆర్డీవో



**బషీరాబాద్ జూలై 2 ప్రజా జ్యోతి** సర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం సందర్భంగా వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామం పిఎస్ నెంబర్ 224 తాండూర్ ఆర్డిఓ అనిత గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాల పురోగతిపై బిఎల్ఓ లను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను నిబంధనలు ప్రకారంగా పారదర్శకంగా నిర్వహించాలని అర్హులైన ప్రతి ఓటరుని గుర్తించి వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని బిఎల్ఓ లకు సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్డీవో కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షాహిదాబేగం, ఉప తహశీల్దార్ రుక్సానా బేగం, ఆర్ఐ నాగార్జున రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుటుంబంపై కక్ష సాధింపు చర్యలా..?

– ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, జులై 2(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ అవినీతి, కుంభకోణాలను ప్రశ్నించినందుకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుటుంబంపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన సతీమణి లక్ష్మీభాయిను అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ పదవి నుండి హఠాత్తుగా బదిలీ చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గురువారం ఉదయం కొద్ది నిమిషాల వ్యవధిలోనే ప్రభుత్వం బదిలీ ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యమైన బాధ్యతలున్న మార్కెటింగ్ డైరెక్టర్ పదవి నుండి ఆమెను డిపార్ట్‌మెంట్ ఆఫ్ కోఆపరేషన్ శాఖలో అప్రాధాన్య పోస్టుకు మార్చడం అనుమానాలకు తావిస్తోంది. అదేవిధంగా, ఆమెకు రావలసిన ప్రమోషన్‌ను కూడా నిలిపివేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, రిటైర్డ్ అడిషనల్ డీజీపీ అయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఇటీవల ప్రభుత్వం భద్రతను కూడా తొలగించింది. అంతేకాకుండా, ఆయనకు ఉన్న వాహన సౌకర్యాన్ని కూడా నిలిపివేయాలని ప్రయత్నాలు జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ చర్యలపై హైకోర్టును ఆశ్రయించిన తర్వాత కూడా, కుటుంబంపై ఒత్తిడి కొనసాగుతోందని విమర్శలు వస్తున్నాయి. ఈ పరిణామాలపై డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్రంగా స్పందిస్తూ, ఇది స్పష్టమైన కక్ష సాధింపు చర్యలేనని ఆరోపించారు. ప్రజల సమస్యలపై గొంతెత్తినందుకు ఈ విధంగా లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఇలాంటి చర్యలు ఎంత చేసినా, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. "ఈ ఉడత ఊపులు, తాటాకు చప్పుళ్లకు భయపడేది ఎవ్వరూ లేరు" అని ఆయన వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి

టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్),పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్





**దోమ జూలై 02 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలోని పటేల్ ఫంక్షన్ హాల్‌లో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాంత కుమార్ ఆధ్వర్యంలో మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరై పార్టీ బలోపేతం,గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టడం,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై పార్టీ నాయకులు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంప్ ఆపరేటర్‌పై దాడికి పాల్పడిన ట్యాంకర్ డ్రైవర్‌పై జలమండలి చర్య

విధుల నుంచి తొలగిస్తూ కాంట్రాక్టర్‌కు ఆదేశాలు



**కత్బుల్లాపూర్ జూన్ 2(ప్రజాజ్యోతి)** పంప్ ఆపరేటర్ పై దాడికి పాల్పడ్డ ట్యాంకర్ డ్రైవర్ విధుల తొలగింపు. షాపూర్ నగర్ గాజులరామారం సర్కిల్ షాపూర్ నగర్ సెక్షన్, వార్డ్ 291లో గల హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ సివరేజ్ బోర్డులో ట్యాంకర్లకు నీరు పంపించే ఆపరేటర్ గా ఔట్సోర్సింగ్ ఉద్యోగంతో గత 20 సంవత్సరాలుగా పి.కృష్ణ విధులు నిర్వహిస్తున్నాడు. నీటి ట్యాంకర్ కాంట్రాక్ట్ యజమాని ద్వారా డ్రైవర్ గా నియమింపబడి ట్రాక్టర్ వాహనం నెంబర్ టీజీ 13 టి 3025 అదే టాంకర్ వాహనంపై పనిచేస్తున్న డ్రైవర్ రవి మంగళవారం రోజువారి విధుల్లో భాగంగా నీటి కోసం జలమండలి కార్యాలయంకు వచ్చి ట్యాంకర్ లైన్ లో భాగంగా కొంత తగాదా ఏర్పడి అకారణంగా పంప్ ఆపరేటర్ కృష్ణపై బూతులు తిడుతూ దాడికి పాల్పడడం జరిగింది. ఔట్సోర్సింగ్ ఉద్యోగి కృష్ణ దాడి విషయం యూనియన్ దృష్టికి తీసుకెళ్లడంతో హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ బిఆర్ టియు నాయకులు, జలమండలి రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు మాజీ చైర్మన్ పి.నారాయణ నేతృత్వంలో బుధవారం హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ అండ్ఎస్ బి డీజీఎం అధికారి రవి నాయక్ ను కలిసి విధి నిర్వహణలో ఉన్న కృష్ణపై దాడి చేసిన ట్యాంకర్ డ్రైవర్ పై చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా నియంత్రించాలని డీజీఎం కు వినతి పత్రం అందజేశారు. అందుకు డీజీఎం సానుకూలంగా స్పందించి ట్యాంకర్ వాహన కాంట్రాక్టర్ ను పిలిచి దాడికి పాల్పడ్డ డ్రైవర్ రవిని ఇకపై జలమండలి వాటర్ పంపు విధులకు ఆయన రావద్దని సదరు కాంట్రాక్టర్ను ఆదేశించారు, దీనితో కాంట్రాక్టర్ సైతం ఇకపై డ్రైవర్ రవిని విధుల్లో తొలగిస్తున్నట్లు తెలుపడంతో గొడవ సద్దుమణిగింది. ఉద్యోగులకు ఇబ్బంది కలిగితే కఠిన చర్యలు ఉంటాయని పి.నారాయణ హెచ్చరించారు. ప్రజలకు నీరు అందించడంలో నిరంతరం కృషి చేస్తున్న సిబ్బందిపై దాడి జరగడం సిగ్గుచేటని విమర్శించారు. ఈకార్యక్రమంలో బిఆర్ టియు ప్రధాన కార్యదర్శి బి.కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్, రాజారత్నం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా పెరిగే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

–జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి

వర్షాకాలంలో విజృంభించే ప్రమాదకరమైన వ్యాధులపై వైద్య అధికారులతో డిఎంహెచ్ఓ డాక్టర్ స్వర్ణకుమారి సమీక్ష సమావేశం




**రాజేంద్రనగర్, జూలై 02 (ప్రజా జ్యోతి)** వర్షాల కారణంగా పెరిగే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి తెలిపారు.
వర్షాకాలంలో విజృంభించే ప్రమాదకరమైన వ్యాధులపై గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ శివరాంపల్లిలోని డిఎంహెచ్వో కార్యాలయంలో వైద్య అధికారులతో డిఎంహెచ్ఓ డాక్టర్ స్వర్ణకుమారి సమీక్ష సమావేశం నిర్వహించి, వైద్యులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాల కారణంగా నిలువ నీరు నీటి కాలుష్యంలో పెరిగే దోమల బ్యాక్టీరియా వైరస్ లతో విజృంభించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నిలువ నీటిలో పెరిగే దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్ మరియు వివిధ వర్షాల వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలకు ఆరోగ్య కార్యకర్తలుచే దోమల నివారణ చర్యలు, మరిగించి శుద్ధి చేసిన నీటిని తాగడం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలకు జ్వరం, విరోచనాలు, వాంతులు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సమస్య తీవ్రమైన ప్రమాదాన్ని తగ్గించుకోవాలని సూచించారు. అలాగే ఐ రిస్క్ ప్రెగ్నెన్సీ మహిళలకు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, అదేవిధంగా గర్భిణీలకు ఐరన్, పోలిక్ యాసిడ్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. జూలై 13 వ తేదీన నిర్వహించే జాతీయ నూలు పురుగుల దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాలు గల పిల్లలకు నూలు పురుగుల నివారణ మాత్రలను అందించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో అందరూ భాగస్వాములు అయ్యేవిధంగా మండల స్థాయి సమావేశాలు నిర్వహించి, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ లకు అవగాహన కల్పించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ పాపారావు,డిటిసిఓ కళ్యాణ్ చక్రవద్, డాక్టర్లు రాధిక, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిముక్కల పద్మారావు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్



**కూకట్ పల్లి, జులై 02 (ప్రజా జ్యోతి) :** దివంగత రాజకీయ నేత గొట్టిముక్కల పద్మారావు దశదిన కార్యక్రమం గురువారం వివేకానంద నగర్ కాలనీలోని ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. పద్మారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పరంగా ఉద్యమ సమయంలో ఆయన చేసిన సేవలను రమేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే

– జాయింట్ యాక్షన్ టీమ్స్ ఓరియంటేషన్



**శేరిలింగంపల్లి, జూలై 02 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, టిజిఐసిసిసి ఆధ్వర్యంలో నిర్వహించినజాయింట్ యాక్షన్ టీమ్స్ ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొని, వర్షాకాలంలో వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే చర్యలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్లు,పోలీసు శాఖ,హైడ్రా, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ,అగ్నిమాపక శాఖ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భారత వాతావరణ శాఖ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ వరదలు, వాతావరణ అంచనాలు,సహాయక చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ,విపత్తు స్పందన,జాయింట్ యాక్షన్ టీమ్స్ బాధ్యతలు వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు.సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, లిలిఅన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో సకాలంలో చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే,భారత వాతావరణ శాఖ నుండి ఒక గంట,రెండు గంటల ముందస్తు ప్రాంతాల వారీ వర్షపాతం అంచనాలు అందేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని,తద్వారా ముందస్తు చర్యలు చేపట్టడం సులభమవుతుందని పేర్కొన్నారు. అదనంగా,వర్షాకాలానికి సంబంధించిన అన్ని పనులను స్వల్పకాలిక,మధ్యకాలిక,దీర్ఘకాలిక ప్రణాళికలుగా విభజించి అమలు చేయాలని, తక్షణ సమస్యల పరిష్కారంతో పాటు శాశ్వత పరిష్కారాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.వర్షాకాలంలో సమర్థవంతమైన సమన్వయం, వేగవంతమైన స్పందన మరియు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# 52 కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

.లబ్ధిదారులకు స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, జూలై 2 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 52 కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం పికెట్లోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అత్యవసర వైద్య చికిత్స అవసరమైన వారు సీఎంఆర్ఎఫ్కు దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి త్వరితగతిన ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే శ్రీగణేష్కు కృతజ్ఞతలు తెలిపారు.

# జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఆకస్మిక క్షేత్ర స్థాయి పరిశీలన

లింగంపల్లి అండర్పాస్, మోడల్ రోడ్, బొటానికల్ గార్డెన్ ఫుట్పాత్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన **శేరిలింగంపల్లి,జూలై 02(ప్రజాజ్యోతి):**లింగంపల్లి అండర్పాస్ వద్ద నీటి నిలుపుదల ప్రాంతాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించడమైనది. అనంతరం ప్రతిపాదిత మోడల్



రోడ్ అభివృద్ధి పనులు, బొటానికల్ గార్డెన్ వద్ద ఫుట్పాత్ ప్రాంతాలను కూడా సందర్శించడం జరిగింది. ఈ పర్యటనలో ప్రధానంగా ప్రస్తుత మౌలిక సదుపాయాల స్థితిని అంచనా వేయడం, మెరుగుపరచాల్సిన ప్రాంతాలను గుర్తించడం, ప్రజా సౌకర్యాలు, రహదారి భద్రత మరియు పట్టణ సౌందర్యాన్ని పెంపొందించేందుకు అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై దృష్టి సారించడమైనది. లింగంపల్లి అండర్పాస్ వద్ద వర్షాకాలంలో ఏర్పడే నీటి నిలుపుదల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించడమైనది. మోడల్ రోడ్ను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు, బొటానికల్ గార్డెన్ వద్ద పాదచారులకు సౌకర్యవంతమైన ఫుట్పాత్లు ఏర్పాటు చేసేందుకు సూచనలు ఇవ్వడమైనది. సంబంధిత అధికారులకు ప్రతిపాదిత పనులను నాణ్యతా ప్రమాణాలతో,నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడమైనది.ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పనులు చేపట్టాలని సూచించడమైనది.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వ భావాలను పెంపొందిస్తాయి

దేవాలయాలు సమాజంలో ఐక్యత, భక్తి భావం సాంస్కృతిక విలువలను పెంపొందించే ఆధ్యాత్మిక కేంద్రాలుగా నిలుస్తాయి

తెలంగాణ రాష్ట్ర పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



**కూకట్ పల్లి, జూలై 02 (ప్రజా జ్యోతి) :** బోరబండలో శివాజి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కినాపురం లక్ష్మణ్ గౌడ్ ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ నూతన దేవాలయ యంత్ర విగ్రహ సింహ వాహన శిఖర ప్రతిష్ట మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ సభ్యులు,టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథులుగా హాజరై స్థానిక నాయకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, వేద పండితులు వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ ని డా. సత్యం శ్రీరంగం ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి శాంతి, సత్సంకల్పాలు కలిగిస్తాయని, ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి దీవెనలు, కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సమృద్ధి వర్షాలతో పాడిపంటలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. హైదరాబాద్ లో నెల రోజుల పాటు జరిగే ఆషాఢ బోనాల ఉత్సవాలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. భక్తిశ్రద్ధలతో ఈ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించి, వారి సేవా భావాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, డివిజన్ ల అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, విఠల్ రెడ్డి, నరసింహా యాదవ్, కనకయ్య, లక్ష్మీనారాయణ, సుంకన్న, మస్తాన్ రెడ్డి, భారతమ్మ, కలికోట శంకర్, రాజేష్ గౌడ్, పల్లపు వేణు, చోట మొయిజ్, అహ్మద్ వాజీద్ పాషా, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వర్షాకాల సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే

జాయింట్ యాక్షన్ టీమ్స్ ఓరియంటేషన్

**శేరిలింగంపల్లి, జూలై 02 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, టిజిఐసిసిసి ఆధ్వర్యంలో నిర్వహించినజాయింట్ యాక్షన్ టీమ్స్ ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొని, వర్షాకాలంలో వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే చర్యలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్లు,పోలీసు శాఖ,హైడ్రా, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ,అగ్నిమాపక శాఖ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భారత వాతావరణ శాఖ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ వరదలు, వాతావరణ అంచనాలు,సహాయక చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ,విపత్తు స్పందన,జాయింట్ యాక్షన్ టీమ్స్ బాధ్యతలు వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు.సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, లిలిఅన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో సకాలంలో చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే,భారత వాతావరణ శాఖ నుండి ఒక గంట,రెండు గంటల ముందస్తు ప్రాంతాల వారీ వర్షపాతం అంచనాలు అందేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని,తద్వారా ముందస్తు చర్యలు చేపట్టడం సులభమవుతుందని పేర్కొన్నారు.

అదనంగా,వర్షాకాలానికి సంబంధించిన అన్ని పనులను స్వల్పకాలిక,మధ్యకాలిక,దీర్ఘకాలిక ప్రణాళికలుగా విభజించి అమలు చేయాలని, తక్షణ సమస్యల పరిష్కారంతో పాటు శాశ్వత పరిష్కారాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.వర్షాకాలంలో సమర్థవంతమైన సమన్వయం, వేగవంతమైన స్పందన మరియు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# ఎస్ ఐ ఆర్ ఎన్యూమరేషన్ విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి

బి ఎల్ ఎలతో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ సమీక్ష సమావేశం బోయిన్పల్లి, జూలై





**2 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్పల్లి, హస్మత్పేట్ డివిజన్లలో కొనసాగుతున్న సర్ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ఫారం నింపే ప్రక్రియపై మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ తన నివాసంలో బి ఎల్ ఎలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటికి చేరుకుని అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ... బి ఎల్ ఎలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేస్తూ ప్రజలకు ఫారం నింపే విధానంపై పూర్తి అవగాహన కల్పించాలని, అవసరమైన వారికి సహాయం అందించాలని కోరారు. ఫారాల పంపిణీ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రోజు ఫారాల పంపిణీ పురోగతిని సమీక్షిస్తూ, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని బి ఎల్ ఎలకు ఆదేశించారు. ప్రతి అర్హుడి వివరాలు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా సమన్వయంతో పనిచేసి ఎస్ ఐ ఆర్ ఎన్యూమరేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సన్ ప్యూర్ 30వ వార్షికోత్సవం సందర్భంగా బ్రాండ్ క్యాంపెయిన్



**హైదరాబాద్, జూలై 02 (ప్రజా జ్యోతి) :** మసూమ్ గ్రూప్కు చెందిన సన్ ప్యూర్ తన 30 ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని కొత్త మల్టీమీడియా బ్రాండ్ క్యాంపెయిన్ను గురువారం ప్రారంభించినట్లు మసూమ్ గ్రూప్ డైరెక్టర్లు మన్నన్ ఖాన్, ఫరా ఖాన్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ ప్రచారంలో నటుడు కిచ్చా సుదీప్, జాతీయ అవార్డు గ్రహీత నటి ప్రియమణి ప్రధాన పాత్రల్లో కనిపిస్తున్నారని తెలిపారు. 'సన్ ప్యూర్ ఎలైడ్, సంతోష ఎలైడ్' ట్యాగ్లైన్తో రూపొందిన ఈ ప్రచారం కుటుంబ బంధాలు, విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. వినియోగదారుల విశ్వాసమే సన్ప్యూర్ విజయానికి కారణమని అన్నారు. అలాగే ఆరోగ్యకరమైన వంట కోసం 'సన్ ప్యూర్ ఛాంపియన్ రిఫైన్డ్ కనోలా ఆయిల్'ను కూడా మార్కెట్లోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. జూలై నుంచి ఈ ప్రచారం టీవీ, థియేటర్లు, డిజిటల్, సోషల్ మీడియా వేదికల్లో ప్రసారం కానుందని తెలిపారు.

# ఎస్ ఐ ఆర్ పత్రాలు పంపిణి విషయంలో నిర్లక్ష్యం వీడాలి

అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




**బాలానగర్, జులై 02 (ప్రజా జ్యోతి) :** ఎస్ ఐ ఆర్ సర్వే సందర్భంగా అధికారులు నిత్యం పర్యవేక్షించాలని ఓటర్లకు సహాయ సహకారాలు అందించి వారి ఓట్లు రద్దు కాకుండా చూడాలని కూకట్ పల్లి శాసన సభ్యుడు మాధవరం కృష్ణారావు సూచించారు. ఎస్ ఐ ఆర్ లో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో ఓటర్లకు ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ సందర్భంగా ఫతేనగర్ డివిజన్ లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా బి ఎల్ వో లు ఎవరు మా వద్దకు రాలేదు అని స్థానిక ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు జడ్.సి. కి ఫోన్ చేసి ఎస్ ఐ ఆర్ పత్రాలు పంపిణి విషయంలో నిర్లక్ష్యం వీడాలని ఆదేశించారు. బి ఎల్ వో ల తో పాటు స్థానిక బి ఎల్ ఏ లు తో కూడా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని అర్హులైన ఓటర్లకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఒక్క ఓటు కూడా తొలగించడానికి వీల్లేదని, ఏవైనా ఇబ్బందులు సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం తో పాటు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమలో బి.ఆర్.ఎస్.పార్టీ మెంబర్ షిప్ ఇంచార్జి గజ్జల నగేష్, మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులకు మెగా వైద్య శిబిరం

. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యుల సన్మానం

. ఆరోగ్య పరీక్షల్లో పాల్గొన్న సిబ్బంది




**బోయిన్ పల్లి, జూలై 02.(ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు,ఐ డీసీపీ ట్రాఫిక్-1 కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ ఆధ్వర్యంలో తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో గురువారం ట్రాఫిక్ పోలీసుల కోసం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎండ, వర్షం వంటి ప్రతికూల పరిస్థితుల్లో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏసీపీ ట్రాఫిక్, తిరుమలగిరి డివిజన్ జి. శంకర్ రాజు మాట్లాడుతూ, ట్రాఫిక్ పోలీసుల విధులు అత్యంత శ్రమతో కూడుకున్నవని, ప్రతి పోలీసు ఉద్యోగి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకొని శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని సూచించారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వచ్ఛందంగా సేవలందించిన శ్రీకర్ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ భవాని, పద్మసాయి డెంటల్ క్లినిక్ వైద్యులు డాక్టర్ దినేష్, డాక్టర్ శ్రేయ, అలాగే రెటినోవా ఫౌండేషన్ (ప్లానెట్ ఆప్టిక్స్)కు చెందిన కె. భరత్ కుమార్లను ఏసీపీ జి. శంకర్ రాజు ఘనంగా సన్మానించి అభినందించారు. వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు, దంత పరీక్షలు, ఆరోగ్య సలహాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొని సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన వైద్యులు, వైద్య బృందాలకు పోలీస్ శాఖ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం: పిఏసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి,జూలై 02 (ప్రజాజ్యోతి):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి లో జరుగుతున్న 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను సీఎంసి ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్.ఎలక్ట్రికల్ విభాగం అధికారులు తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పరిశీలించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని,దానిలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై గతంలో అధికారులతో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగిన సంగతి విదితమే అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి,ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని,రోడ్డు మధ్యలో వచ్చిన బండ రాళ్ళ ను తొలగించడం జరుగుతుంది అని,రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరిగినది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చేపట్టడం జరిగినది అని అన్నారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,ప్రజలకు రోడ్డు ఎంతగానో



ఉపయోగపడుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. 100 ఫీట్ రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగినది అని,ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్‌లో ఎకో టౌన్‌కు 86 ఎకరాల భూమి బదిలీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**జీవో ఆర్‌టీ నెం. 641 జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటుకు పరిపాలనా అనుమతులు**

**జపాన్ సహకారంతో ఎకో టౌన్ అభివృద్ధికి ముందడుగు**

**కొత్తూర్ జులై 02 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో ఎకో టౌన్ ప్రాజెక్టు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్‌డబ్ల్యూఎం) సదుపాయాల ఏర్పాటుకు సిద్ధాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 252, 278, 361లోని మొత్తం 86 ఎకరాల భూమిని వినియోగించేందుకు ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు మెట్రోపాలిటన్ ఏరియా అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (జీహెచ్‌ఎంసీ-2) శాఖ గురువారం జీవో ఆర్‌టీ నెం. 641ను జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, తెలంగాణ ప్రభుత్వం మరియు జపాన్‌లోని ఫుకూకా ప్రిఫెక్చర్‌లోని కిటాక్యూషు నగరాల మధ్య కుదిరిన స్నేహ, సహకార ఒప్పందంలో భాగంగా సర్క్యులర్ ఎకానమీ అభివృద్ధి, నెట్‌జీరో లక్ష్యాల సాధన కోసం సిద్ధాపూర్‌లో ఎకో టౌన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) ఆధీనంలోని 86 ఎకరాల భూమిని జీహెచ్‌ఎంసీకి ఉచితంగా బదిలీ చేశారు. అనంతరం హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (హైఎంఎస్‌డబ్ల్యూ)కు ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటుకు ప్రత్యేక అధికారి (క్యూర్) అనుమతులు మంజూరు చేశారు. ఈ చర్యలను ప్రభుత్వం పరిశీలించి అధికారికంగా ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాజెక్టు అమలుకు అవసరమైన తదుపరి చర్యలు చేపట్టాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఉత్తర్వులతో సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత ఎకో టౌన్, ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటుకు పరిపాలనా పరంగా మార్గం సుగమమైంది. అదేవిధంగా ఇక్కడ ఏ కోట వద్దు అంటూ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక ప్రజలు ఆయా గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు ఇటీవల



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

METROPOLITAN AREA & URBAN DEVELOPMENT DEPARTMENT - Greater Hyderabad Municipal Corporation (GHMC) – Siddapur Eco-Town Project – Land admeasuring Ac.86.00 in Sy.Nos.252, 278 & 361 of Siddapur Village, Kothur Mandal, Ranga Reddy District transferred to GHMC for establishment of Eco-Town – Ratification of permission accorded by the Special Officer, CURE to M/s.Hyderabad Integrated Municipal Solid Waste Management Limited (HIMSW) for establishment of Solid Waste Management (SWM) facilities – Ratification – Orders – Issued.

METROPOLITAN AREA & URBAN DEVELOPMENT (GHMC.2) DEPARTMENT

G.O.Rt.No. 641 Dated: 02-07-2026

Read the following:-

1) The Commissioner, Greater Hyderabad Municipal Corporation (GHMC), Hyderabad, Lr.No. SWM/ 0002/ 2022/ AE-1 (SWM) HO, Dated:01.08.2025 addressed to the Vice Chairman & Managing Director, Telangana Industrial Infrastructure Corporation Limited (TGIIC).
2) The Special Chief Secretary to Government, Industries & Commerce Department, Lr.No.4325/IP&INF/A2/2025, Dated:05.01.2026 addressed to the Vice Chairman & Managing Director, Telangana Industrial Infrastructure Corporation Limited (TGIIC), Hyderabad.
3) The Special Officer, CURE, Lr.No.SWM/0002/AE-1(SWM)HO/133, Dated: 30.03.2026 addressed to the Project Head, M/s. Hyderabad Integrated Municipal Solid Waste Management Limited (HIMSW), Jawaharnagar.
4) From the Commissioner, Greater Hyderabad Municipal Corporation (GHMC), Hyderabad, Lr.No.SWM/0002/2022/AE-1(SWM)HO, Dated:06.06.2026.

* * *

ORDER:

In the reference 1st read above, the Commissioner, Greater Hyderabad Municipal Corporation (GHMC) has submitted that, a letter Dated:01.08.2025 addressed to the Vice Chairman & Managing Director, Telangana Industrial Infrastructure Corporation Limited (TGIIC) for requesting to transfer of 150 acres of land situated in Survey Nos.252, 278 and 361 of Siddapur Village, Kothur Mandal, Ranga Reddy District, for establishment of an Eco-Town under the Friendship and Co-operation Agreement between the Government of Telangana and the City of Kitakyushu, Fukuoka Prefecture, Japan, with the objective of promoting a Circular Economy and achieving Net Zero goals.

2. Further, the Special Chief Secretary to Government, Industries & Commerce Department, vide letter 2nd read above, permitted the Vice Chairman & Managing Director, Telangana Industrial Infrastructure Corporation Limited (TGIIC), to transfer Ac.86.00 of TGIIC land situated in Survey Nos.252, 278 and 361 of Siddapur Village, Kothur Mandal, Ranga Reddy District, to the Commissioner, Greater Hyderabad Municipal Corporation (GHMC), free of cost, for establishment of the proposed Eco-Town. Accordingly, advance possession of the said land was handed over by Telangana Industrial Infrastructure Corporation Limited (TGIIC) to Greater Hyderabad Municipal Corporation (GHMC) on 11.02.2026 through an Advance Possession Certificate.

3. The Special Officer (CURE), vide letter 3rd read above, accorded permission to M/s. Hyderabad Integrated Municipal Solid Waste Management Limited (HIMSW), to establish the Solid Waste Management (SWM) facility of Greater Hyderabad Municipal Corporation (GHMC) in the said land parcel to an extent of Ac.86.00 located at Siddapur village, in accordance with applicable rules and as per Terms & Conditions of Concession Agreement (CA) of the Integrated Municipal Solid Waste Management (IMSWM) Project and others.

(P.T.O.)

శ్రీకారం చుట్టారు అయితే ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో దీనిపై ముందడుగు వేయదని ఎమ్మెల్యే భరోసాతో ఆందోళన విరమించారు ఇప్పుడు కథ మొదటికి రావడంతో ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# మాదిగలకు మరోసారి అన్యాయం ?

**కాంగ్రెస్‌పై మహా ఎమ్మార్పీఎస్ నాయకుడు ముత్యపాగ శ్రీశైలం మాదిగ ఆగ్రహం**

**యాదాద్రి ట్రస్ట్ బోర్డు, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షుల నియామకాల్లో ప్రాతినిధ్యం కల్పించలేదని ఆరోపణలులిలి**

**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సి ఎమ్ సీ) ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరిక ......**

**– మన ప్రజాప్రతినిధి ఆర్ సీ:**

**కుత్బుల్లాపూర్, జూలై 2:** ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ మాదిగలకు మరోసారి అన్యాయం చేసిందని మహా ఎమ్మార్పీఎస్ నాయకుడు ముత్యపాగ శ్రీశైలం మాదిగ ఆరోపించారు. మాదిగలకు సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆచరణలో మాత్రం పూర్తిగా విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.
ఇటీవల ప్రకటించిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుల నియామకాల్లో ఒక్క మాదిగకు కూడా అవకాశం కల్పించకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందని తెలిపారు. ఇతర వర్గాలకు ప్రాధాన్యం కల్పించిన ప్రభుత్వం, ఆదిజాంభవంతుని వారసులైన మాదిగలను పూర్తిగా విస్మరించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
అదేవిధంగా, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సి ఎమ్ సీ) కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుల నియామకాలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 24 డివిజన్లలో ఒక్క మాదిగకు కూడా అవకాశం కల్పించకపోవడం కాంగ్రెస్ పార్టీ వివక్షతకు నిదర్శనమని శ్రీశైలం మాదిగ విమర్శించారు. మాదిగలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు.
ఎస్సీ వర్గీకరణ అమలులో తామే ముందుంటామని ప్రకటించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలకు, ప్రభుత్వ చర్యలకు ఏమాత్రం పొంతన కనిపించడం లేదని ఆయన విమర్శించారు. మాదిగల పట్ల వరుసగా జరుగుతున్న ఈ నిర్లక్ష్యాన్ని తమ సమాజం తీవ్రంగా పరిగణిస్తోందని పేర్కొన్నారు.



ఇలాంటి పరిస్థితి కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా మాదిగలు ఐక్యంగా ముందుకు వచ్చి రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా తగిన గుణపాఠం చెబుతామని ముత్యపాగ శ్రీశైలం మాదిగ హెచ్చరించారు. మాదిగలకు అన్ని స్థాయిల్లో సముచిత రాజకీయ, సామాజిక ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కమ్యూనిటీ హాళ్ల మంజూరుకు ఎమ్మెల్యేకు కాలనీవాసుల కృతజ్ఞతలు






**అల్వాల్ 2 జూలై ప్రజా జ్యోతి** అల్వాల్ మచ్చ బొల్లారం కటిక బస్తి, వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీలకు కమ్యూనిటీ హాళ్ల మంజూరుకు కృషి చేసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కాలనీవాసులు గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, మచ్చ బొల్లారం కటిక బస్తి, శ్రీ సాయి నగర్ ప్రాంతాల్లో అసంపూర్ణంగా ఉన్న కమ్యూనిటీ భవనాల నిర్మాణాన్ని పూర్తి చేయించేందుకు ఎమ్మెల్యే పలుమార్లు జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి ప్రత్యేక చొరవ చూపారని పేర్కొన్నారు. ఆయన కృషి ఫలితంగానే కమ్యూనిటీ హాళ్లు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన తన బాధ్యతగా భావిస్తున్నానని, ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని అన్నారు. కమ్యూనిటీ హాళ్లు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రాలుగా నిలుస్తాయని, నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, తులసి సురేష్, ఫరీద్, చంద్రమౌళి, సాంబరాజు, సాయి సాగర్, పవన్, అతిక్ పాషా, నార్ల సురేష్, నర్సింగ్ రావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, జూలై 2.(ప్రజా జ్యోతి):** గోషామహల్ నియోజకవర్గంలో గురువారం నిర్వహించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజహరుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ మంత్రులు, రాజ్యసభ సభ్యుడు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి లబ్ధిదారులకు పట్టాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా అర్హులైన ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజాపాలనలో సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఈ అఖిల్, ఏడి హాక్‌ను సస్పెండ్ చేయాలి

**విద్యుత్ కార్మికుల ఆందోళన.. అధికారుల నిర్లక్ష్యంతోనే జేఎల్‌ఎంకు ప్రమాదమని ఆరోపణ**



**బోయినపల్లి, జూలై 2 (ప్రజా జ్యోతి):** బోయినపల్లి చిన్నతోకట్ట సబ్‌స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ లైన్‌మెన్ కిష్టాపురం మోహన్ విద్యుత్ మరమ్మతు పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు సమీపంలోని 11 కేవీ విద్యుత్ లైన్లు తగిలి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న ఘటనపై గురువారం విద్యుత్ కార్మికులు సబ్‌స్టేషన్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ ప్రమాదానికి సంబంధిత అధికారులు ఏఈ అఖిల్, ఏడి హాక్ నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు ప్రసాద్ మాట్లాడుతూ, ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లో జూనియర్ లైన్‌మెన్‌లపై తీవ్ర పని ఒత్తిడి పెంచుతూ మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలుగా మార్చి పనిచేయిస్తున్నారని, ఒక జూనియర్ లైన్‌మెన్‌తో పాటు ఒక ఆర్టిజన్‌ను విధుల్లో ఉంచాల్సిన నిబంధనలు పాటించడం లేదని విమర్శించారు. సరైన భద్రతా చర్యలు, అవసరమైన సిబ్బంది లేకపోవడంతో కార్మికుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని అన్నారు.
సీఐటీయూ రాష్ట్ర సభ్యుడు ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రమాదానికి గురైన జూనియర్ లైన్‌మెన్‌ను సంబంధిత అధికారులు కనీసం పరామర్శించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విధులకు అవసరమైన భద్రతా పరికరాలు, పనిముట్లు కూడా అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఏఈ అఖిల్, ఏడి హాక్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో అరుణ్, జాన్, మద్దిలేటి, కిరణ్, నర్సింహా యాదవ్, ప్రసాద్ రాజు, శ్రీనివాస్ యాదవ్, శ్రీను, రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుల నియామకం

**నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన తుంగతుర్తి రవి, కర్రె రాజేష్, బండి శ్రీరాములు, అమర్, ప్రభాకర్ రెడ్డి**



**ఉప్పల్,జూలై 2, (ప్రజా జ్యోతి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 9వ డివిజన్ మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తుంగతుర్తి రవి, 8వ డివిజన్ పోచారం అధ్యక్షుడిగా కర్రె రాజేష్, 10వ డివిజన్ పీర్జాదిగూడ అధ్యక్షుడిగా బండి శ్రీరాములు, 7వ డివిజన్ ఎదులాబాద్ అధ్యక్షుడిగా సామల అమర్, 6వ డివిజన్ ఘట్కేసర్ అధ్యక్షుడిగా బొక్క ప్రభాకర్ రెడ్డి నూతనంగా నియమితులైన సందర్భంగా డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ గారిని మరియు మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలను అప్పగించిన ఈ నియామకానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కు , హరివర్ధన్ రెడ్డి కి, నక్క ప్రభాకర్ గౌడ్ కు డివిజన్ లలోని సీనియర్ నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు భవిష్యత్తులో కూడా వారి మార్గదర్శకత్వం, సహకారం ఇదే విధంగా కొనసాగాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, అలాగే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు జలెందర్ రెడ్డి, పోచారం మున్సిపల్ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జోగు సోమయ్య, శరత్ గౌడ్, కపిల్, శేఖర్, వినోద్, పఠాన్, మహేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

# అభిషేకాలు అంటిరి.. ఆగం జేస్తిరి

**సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ జీవోను వ్యతిరేకిస్తాం**
**డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ హెచ్చరిక**
**మా గ్రామాలు నాశనం చేస్తామంటే ఊరుకోం..**
**జీవో వెనక్కి తీసుకోకపోతే ప్రళయం సృష్టిస్తాం..**
**ప్రభుత్వానికి మా ఆందోళనలు కనిపించలేదా..?**
**ఐటీ పార్కు కోసం కేటాయించి ఇప్పుడు చెత్త వేస్తామంటారా..?**
**రాజకీయాలకు అతీతంగా ఉద్యమించాలని పిలుపు**
**ఏగిసిన ఉద్యమాలపై నీళ్లు చల్లి చల్లారిస్తిరి – ఇప్పుడేం సమాధానం చెబుతారు..?**

**కొత్తూర్ జులై 02 (ప్రజా జ్యోతి)** సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ను రద్దు చేస్తున్నామని చెప్పిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీతో ఉధృతమైన ఆందోళనలను విరమించి ఊపిరి తీసుకుంటున్న వేళ ప్రభుత్వం దీనిపై జీవోను అధికారికంగా విడుదల చేసి తమ ప్రాణాలకు ముప్పు తెచ్చి పెట్టిందని, ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చే ఈ జీవోను ఎంత మాత్రం ప్రజలు సహించబోరని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ హెచ్చరిక జారీ చేశారు. గురువారం మీడియాలో వచ్చిన కథనాలపై సత్యనారాయణ స్పందించారు. జీవో జారీ వ్యవహారంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవలే ఊర్లన్నీ ఏకమై రాజకీయాల్లో కతీతంగా ఆందోళన చేపట్టి పాదయాత్ర ద్వారా జిల్లా కలెక్టర్ ను కలిసి తమగోడు విన్నవించామని, దీనిపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సైతం స్థానిక ప్రజలకు భరోసా ఇచ్చి డంపింగ్ యార్డ్ ఎట్టి పరిస్థితుల్లో రాదని చెప్పడంతో ఆందోళనలు విరమించామని, తీరా డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రభుత్వ జీవో విడుదల కావడం సబబు కాదని సత్యనారాయణ పేర్కొన్నారు. ఓవైపు జవహర్ నగర్ ప్రజలు ఎలా నాశనం అవుతున్నారు ఇప్పుడు అదే మాదిరిగా సిద్దాపూర్ తోపాటు 20 నుండి 30 గ్రామాల వరకు దీని బారిన పడి నాశనం అయ్యే పరిస్థితి దాపురించిందని సత్యనారాయణ పేర్కొన్నారు.

**ముందు నుంచే మాకు అనుమానం**

సిద్ధాపూర్‌లో 4 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన డంపింగ్ యార్డును 86 ఎకరాల్లో రూ.86 కోట్లతో ఏర్పాటు చేసేందుకు ఓ సంస్థ అన్ని అనుమతులు తీసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తాము గతంలో అనుమానాలు వ్యక్తం చేశామని తెలిపారు. హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ ఎంఎస్‌డబ్ల్యూ లిమిటెడ్ కంపెనీ పేరిట అనుమతులకు ఓ సంస్థ తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలికి దరఖాస్తు చేసుకున్నదనీ, ఈ ప్రాజెక్టును మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఫెసిలిటీ విత్‌ఔట్ ల్యాండ్ ఫిల్ పేరిట చేపట్టనున్నట్లు పేర్కొన్నదనీ సత్యనారాయణ గుర్తు చేశారు. ప్రాజెక్టులో భాగంగా 200 టీపీడీ (టన్ పర్ డే) సామర్థ్యం కలిగిన మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ, 200 టీడీపీ సామర్థ్యంతో ఫుడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, 18 టీపీడీ సామర్థ్యం కలిగిన బయోగ్యాస్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయనున్నారనీ, చెత్త నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు 24 మెగావాట్‌ల సామర్థ్యం కలిగిన ప్లాంట్‌ను నిర్మించనున్నట్లు ప్రాజెక్టు విధి విధానాల్లో పేర్కొన్నారనీ ఆయన పేర్కొన్నారు. చెత్తను రీసైక్లింగ్, రీయూస్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలుస్తున్నదనీ, సేకరించిన 4 వేల మెట్రిక్ టన్నుల చెత్త మొత్తాన్ని ప్రాసెసింగ్ చేసేందుకు డంపింగ్ యార్డ్ ఏర్పాటు కాబోతుందని తెలిపారు. సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తారని తెలిసినప్పటి నుంచి పరిసర ప్రాంతాల్లోని తండాలు, ఇతర గ్రామాల ప్రజలు ఆందోళనలు చేపడుతున్నారనీ కొద్దిరోజులుగా ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్నామని ఇక్కడ ఇతర ప్రాంతాల నుంచి సేకరించిన చెత్తను పడేయొద్దని ప్రభుత్వానికి డిమాండ్ చేశామని తెలిపారు. డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం వల్ల కాలుష్యం బారిన పడతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ నేతలు సైతం ప్రజలతో పాటు ఆందోళనల్లో పాల్గొన్నారనీ, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల గాలి, నేల, భూగర్భ జలాలు కలుషితమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని డంపింగ్ యార్డును ఏర్పాటు చేయొద్దని డిమాండ్ చేశామని తెలిపారు.



**ఐటీ భూములనీ కేటాయిస్తే..చెత్త వేస్తారా?**

గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అప్పటి కేసీఆర్ ప్రభుత్వం సిద్ధాపూర్ భూములను ఐటీ పార్కు కోసం కేటాయించిందనీ సత్యనారాయణ తెలిపారు. ఈ ప్రాంతంలో రైతులు పంటలను ఎక్కువగా పండిస్తారనీ ఇందులో కొంత భూమిని కొన్ని ప్రాసెసింగ్ యూనిట్‌ల కోసం కూడా కేటాయించారన్నారు. విలువైన భూములను ప్రజల ప్రయోజనం కోసం వినియోగించాలే తప్ప.. ఈ ప్రాంతాన్ని కలుషితం చేసే చెత్త డంపింగ్ యార్డుకు ఎలా కేటాయిస్తారనీ సత్యనారాయణ తెలిపారు. పైగా ఈ ప్రాంతం నుంచి వర్షపునీరు పాటు కాలువల ద్వారా హిమాయత్‌సాగర్‌లో కలుస్తాయనీ, అలాంటప్పుడు చత్త డంపింగ్‌యార్డును ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే ఈ నీరు అంతా సాగర్‌లో కలిసి నగరానికి నీరందించే నీరు కలుషితం కాదా? టన్నులకొద్దీ చత్తను తీసుకొచ్చి ఇక్కడ నిల్వ చేస్తే ఇక్కడి ప్రజలు ఎలా జీవనం సాగిస్తారన్నారు. ఈ భూమిని ఈ ప్రాంతంలో చెత్త డంపింగ్‌యార్డును నిర్మిస్తే ఒప్పుకునే పరిస్థితి లేదనీ హెచ్చరించారు. అధికార పార్టీ నాయకులు ఆందోళనలపై నీళు చల్లి ఉద్యమాన్ని చల్లచారని హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకు పాలాభిషేకం చేశారని ఇప్పుడు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని సత్యనారాయణ పత్రిక ముఖంగా ప్రశ్నించారు.

# ఏవీబీ పురం ప్రజల సమస్యలపై జనసేన పోరాటం

**రోడ్ నంబర్-11లో డ్రైనేజీ, మంచినీటి లైన్ ఏర్పాటు చేయాలని అధికారులకు వినతి**
**జనసేన పార్టీ కాంటెస్టెడ్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**

**కూకట్ పల్లి, జూలై 02 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఏవీబీ పురం కాలనీలో ప్రాథమిక వసతుల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రోడ్ నంబర్-11లో నివసిస్తున్న వందకు పైగా కుటుంబాలకు ఇప్పటికీ డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి పైప్‌లైన్ లేకపోవడంతో నిత్యజీవితం కష్టసాధ్యంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం జనసేన పార్టీ నాయకత్వంలో కాలనీవాసులు మరోసారి అధికారుల దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారు. కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కాంటెస్టెడ్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ సూచనల మేరకు, ఏవీబీ పురం కాలనీ అధ్యక్షుడు సీమాద్రి, జనసేన నాయకులు, కాలనీ ప్రతినిధులు కలిసి భారత్‌నగర్‌లోని వాటర్ వర్క్స్ శాఖ కార్యాలయానికి వెళ్లి సంబంధిత మేనేజర్ సయ్యద్ అబ్దుల్ జాకేను కలిశారు. ఈ సందర్భంగా రోడ్ నంబర్-11లో నివసిస్తున్న ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా తెలియజేస్తూ, వెంటనే డ్రైనేజీ వ్యవస్థతో పాటు మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. వినతిపత్రంలో, కాలనీలో దాదాపు వంద కుటుంబాలు ఎన్నో సంవత్సరాలుగా కనీస మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నాయని, డ్రైనేజీ లేకపోవడంతో మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన, దోమల బెడద పెరుగుతోందని, అలాగే మంచినీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు అత్యవసరంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ స్వయంగా ఏవీబీ పురం రోడ్ నంబర్-11ను సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి, బాధిత కుటుంబాలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటుకు అవసరమైన చర్యలను త్వరితగతిన ప్రారంభించి, సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అధికారులు వెంటనే స్పందించి కాలనీకి వచ్చి పరిస్థితులను పరిశీలించడం పట్ల జనసేన నాయకులు, స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను సానుకూలంగా స్వీకరించి పరిష్కారానికి ముందుకు వచ్చిన వాటర్ వర్క్స్ అధికారులకు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, కాలనీ అధ్యక్షుడు సీమాద్రి, స్థానిక ప్రజలు



ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు అందించడం ప్రభుత్వాల బాధ్యత అని, ఏవీబీ పురం ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ సమస్యలు ఇకపై ఆలస్యం కాకుండా పరిష్కారం కావాలని కోరారు. అవసరమైతే ప్రజల తరఫున మరింతగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, టి. ప్రసాద్, దుర్యోధన, మోహన్‌రావుతో పాటు కాలనీవాసులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ప్రజలు కూడా అధికారుల హామీతో త్వరలోనే తమ కాలనీలో డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# హిమాయత్‌నగర్ పేదలకు వెంటనే ఇంటి స్థలాలు చూపించాలి: సీపీఎం డిమాండ్

**2007లో ఇచ్చిన పట్టాలకు నేటికీ న్యాయం జరగలేదు: అల్లి దేవేందర్**
**పేదలకు న్యాయం చేయకపోతే ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడిస్తాం హెచ్చరిక**

**మొయినాబాద్ :జూలై 2( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్‌నగర్ వార్డుకు చెందిన 290 మంది పేదలకు 2007లో మంజూరైన ఇంటి స్థలాలను వెంటనే చూపించి న్యాయం చేయాలని సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటి జాగాల కోసం హిమాయత్‌నగర్ గ్రామస్తులు చేపట్టిన నిరాహార దీక్షకు ఏడో రోజు సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి సిహెచ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అల్లి దేవేందర్ మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పేదలకు ఇంటి స్థలాల పట్టాలు అందజేసినా, ఇప్పటి వరకు స్థలాలు చూపించకపోవడం



రెవెన్యూ యంత్రాంగం వైఫల్యమని విమర్శించారు.

పేదల కోసం కేటాయించిన భూమిని గుడిమల్కాపూర్ మార్కెట్ యార్డుకు కేటాయించాలనే నిర్ణయం అన్యాయమని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య వెంటనే జోక్యం చేసుకుని ప్రభుత్వంతో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని, లేకపోతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సర్వే నంబర్ 151లో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. పెద్దల కబ్జాలపై మౌనం పాటిస్తూ, పేదల హక్కులపై నిర్లక్ష్యం చూపడం దురదృష్టకరమని విమర్శించారు. పేదలకు ఇంటి స్థలాలు



కేటాయించే వరకు సీపీఎం పార్టీ పూర్తి మద్దతుతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ముంజగల ప్రభుదాస్, హిమాయత్‌నగర్ యువజన సంఘాల అధ్యక్షులు కట్టమీద శీను, కుమ్మరి విట్టలయ్య, కరీం, గోపాల్ నాయక్, గ్రామ పెద్దలు, ఇంటి స్థలాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు,

# డ్రగ్స్ గంజాయి పై నిఘా పెట్టండి మంచి ఫలితాలు సాధించండి

– డీసీఏ డైరెక్టర్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి...




**శేరిలింగంపల్లి, జూలై 02 (ప్రజాజ్యోతి):** గంజాయి,డ్రగ్స్, నాన్ డ్యూటీ పైడి లిక్కర్,ఐడి లిక్కర్ ను పట్టుకోవడంలో ఎక్సైజ్ టీములు బాగా పనిచేస్తాయని,మరింతగా పనిచేసి మంచి ఫలితాలను సాధించాలని డీసీఏ డైరెక్టర్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి అన్నారు.గురువారం డీసీఏ సమావేశ మందిరంలో ఎస్టీఎఫ్,ఎన్‌ఫోర్స్‌మెంట్,ఎక్సైజ్ టీమ్‌లు,డీసీఏ నుంచి డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు చేపట్టిన దాడులు,తనిఖీల్లో ప్రతిభ కనబరిచిన వారికి డైరెక్టర్ చేతుల మీదుగా నగదు ప్రోహత్సక రివార్డులను అందించారు.కెమికల్ ఇండస్ట్రీయల్, మందుల కంపెనీలు,దుకాణాలపై జెసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు, జాయింట్ డైరెక్టర్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల టీమ్‌లు చేపట్టిన తనిఖీలు మంచి ఫలితాలు ఇచ్చాయని డీసీఏ డైరెక్టర్,ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి అన్నారు.మంచి ఫలితాలను సాధించి మరిన్ని రివార్డులు అందుకోవాలని ఎక్సైజ్ టీములకు డైరెక్టర్ పిలుపునిచ్చారు.ఎస్టీఎఫ్ టీమ్‌లు 415.25 కేజీల గంజాయి,1.10కేజీల ఆల్ఫ్రాజోలం, 43.08 గ్రాముల ఎండీఎంఎ డ్రగ్స్‌ను,52.5 లీటర్ల నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను పట్టుకున్నాయి.ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్. ఎక్సైజ్ టీమ్‌లు 799.25 లీటర్ల నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను,2500 కేజీల బెల్లాన్ని, 1.553 కేజీల హాషీష్ అయిల్, 400 గ్రాముల ఓపీఓ పట్టుకున్న టీమ్‌లకు నగదు రివార్డులను డైరెక్టర్ చేతుల మీదుగా అందించారు.ఖమ్మం, మల్కాజీగిరి,షాద్‌నగర్, కాచిగూడ,భద్రాచలం, కొత్తగూడెం, వికారాబాద్,గద్వాల,కాప్రా, శేరిలింగంపల్లి, మహబూబబాద్, మీర్‌పేట్ ప్రాంతాల్లో దాడుల్లో పట్టుకున్న కేసులపై డైరెక్టర్ నగదు రివార్డులను అందించారు.డైరెక్టర్ వెంట డీసీఏ జాయింట్ డైరెక్టర్ జి.రామ్‌ధన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఆంజన్‌రావులు ఉన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, జూలై 02 )ప్రజాజ్యోతి):**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యానని తెలియజేయడానికి చాలా వినయంగా గౌరవంగా భావిస్తున్నాను అని బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ బాధ్యతను నాపై నమ్మకంతో అప్పగించినందుకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కి,టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి,రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నారిష్మా రెడ్డి కి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్ కి సీనియర్ నాయకులకు నా



హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.నేను రంగారెడ్డి జిల్లా ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తాను కాంగ్రెస్ పార్టీ విలువలను నిలబెడతాను అని ఆయన అన్నారు.

# గిరిజన వర్గాలకు విద్యను చేరువ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నాగేష్ నాయక్




**శేరిలింగంపల్లి, జూలై 02 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు,ముఖ్యంగా ఆదివాసీలు,గిరిజన వర్గాలకు విద్యను చేరువ చేస్తున్నందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదాపూర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్ తెలిపారు.ఈ క్రమంలో, ఎస్లావత్ వైష్ణవి అనే గిరిజన,షెడ్యూల్డ్ తెగ బాలికకు తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రవేశం లభించింది.అలాగే, మాదాపూర్ డివిజన్ పరిధిలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మేము లయన్స్ క్లబ్ సభ్యులను కోరగా,వారు సానుకూలంగా స్పందించి అందుకు అంగీకరించారు.ఇందులో భాగంగా,చందా నాయక్ తండాలోని గిరిజన ప్రాంత ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు ప్రోటీన్ కలిగిన బిస్కెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చంద్ర నాయక్ తాండ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణచలేరు: బేగరి రాజు






**ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి**

**చలో ఉప్పల్'కు వెళ్తున్న నేతల ముందస్తు అరెస్టులపై ఆగ్రహం**

**మొయినాబాద్ :జూలై 2( ప్రజా జ్యోతి)** తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం చేపట్టిన కార్యక్రమాలను అక్రమ అరెస్టులతో అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలంగాణ రక్షణ సేన, టీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ నాయకుడు బేగరి రాజు విమర్శించారు. తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చిన "హలో ఉద్యమకారుడా... చలో ఉప్పల్" కార్యక్రమానికి వెళ్తున్న ఉద్యమకారులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బేగరి రాజు మాట్లాడుతూ, తెలంగాణ కోసం వేలాది మంది విద్యార్థులు, యువకులు తమ ప్రాణాలను అర్పించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడితే ఉద్యమకారులకు గౌరవం, ఉద్యోగాలు, సంక్షేమం లభిస్తాయని ఆశించినప్పటికీ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉద్యమకారులకు తగిన గుర్తింపు దక్కలేదని విమర్శించారు. అదేవిధంగా, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, 100 గజాల ఇంటి స్థలం కల్పిస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరచిపోవడం ప్రజలను మోసం చేసినట్టేనని ఆరోపించారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను అణచివేయడానికి పోలీసు చర్యలను ఉపయోగించడం సరైన పద్ధతి కాదని, ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా తమ హక్కులు కోరుకునే ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాల జోరు తగ్గదని, ఉద్యమకారుల హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జేఏసీ నాయకులు ఆకుల నవీన్ కుమార్, న్యాలాటి మహిపాల్, మొండ నరసింహులు, నవీన్ గౌడ్, జొన్నాడ బాలరాజ్, పూడూర్ వెంకటరత్నం, కుమ్మరి రాములు తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో జూలై 4 నుంచి 12 వరకు మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

**మండల ప్రజలందరూ ఉచిత కంటి వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**టాస్క్ సి.ఓ.ఓ ఐక్యత ట్రస్ట్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**తలకొండపల్లి జూలై02 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా కార్యక్రమంలో భాగంగా తలకొండపల్లి పట్టణంలోని దేవకి ఫంక్షన్ హాల్‌లో జూలై 4వ తేదీ నుంచి జూలై 12వ తేదీ వరకు మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి నాణ్యమైన కంటి వైద్య సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో గత రెండు సంవత్సరాలుగా మండలాల వారీగా ఇప్పటికే నాలుగు మెగా ఉచిత కంటి వైద్య శిబిరాలను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు.ప్రజల నుంచి వచ్చిన విశేష ఆదరణతో ఇప్పుడు ఐదో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తలకొండపల్లిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో చెన్నై శంకర నేత్రాలయంకు చెందిన నిపుణులైన నేత్ర వైద్యులు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి పూర్తిగా ఉచిత కంటి శుక్లాల (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలు అందిస్తారని పేర్కొన్నారు.అలాగే అవసరమైన వైద్య సలహాలు,చికిత్సలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు.క్యాంప్ ఉచిత కంటి పరీక్షలు జూలై 04 శనివారం నుండి జూలై 10 శుక్రవారం వరకు కోనసాగనున్నట్లు తెలిపారు.అలాగే ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్ల తేదీలు: జూలై 07 మంగళవారం నుండి జూలై 12 ఆదివారం వరకు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. తలకొండపల్లి మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు,ముఖ్యంగా కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన కోరారు.ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటువంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు

# తాండూరు శ్రీ చైతన్య పాఠశాలలో పుస్తకాల దందా!





**అడ్డుకున్న విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు**

**తనిఖీ చేసిన మండల విద్యాధికారి**

**ప్రిన్సిపల్ గది సీజ్**

**?తాండూరు జులై 2 ప్రజా జ్యోతి :-** తాండూరులో ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా పట్టణంలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల యాజమాన్యం పాఠ్యపుస్తకాల దందాను రహస్యంగా చేస్తుంది. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాల నాయకులు మండల విద్యాధికారి ఇందుప్రియ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎంఈఓ పాఠశాలను సందర్శించి పుస్తకాల దందాపై ఆరా తీశారు.

అక్కడి పాఠశాల ప్రిన్సిపల్ గదిని పరిశీలించిన మండల విద్యాధికారి ఆ గదిలోని పుస్తకాల దందాను చూసి ఆశ్చర్యపోయిన మండల విద్యాధికారి ఆ గదిని సీజ్ చేసి, రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో పుస్తకాల విక్రయాలు జరుగుతున్నాయని నిర్ధారించిన మండల విద్యాధికారి అక్కడ జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి, ప్రజా సంఘాలు చేసిన ఫిర్యాదులోని అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిని ఇందుప్రియ మాట్లాడుతూ విద్యాశాఖ, ప్రభుత్వా నిబంధనల ప్రకారం పాఠశాల ప్రాంగణంలో ఎవరు కూడా పుస్తకాలను విక్రయించకూడదని హెచ్చరించారు. పుస్తకాల విక్రయాలలో ఆన్‌లైన్ చెల్లింపులు ఏవిదంగా జరిగాయి అనే దానిపై ఆరా తీయగా పాఠశాలలో అకౌంటెంట్ గా విధులు నిర్వహిస్తున్న బాలవర్ధన్ రెడ్డి తన వ్యక్తిగత ఫోన్ పే నంబర్‌కు డబ్బులు పంపాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారనే నిజం బయటపడిందని చెప్పారు. డబ్బులు తీసుకున్న వారం రోజుల్లో కావాల్సిన పుస్తకాలు ఇస్తామని సాకులు చెబుతూ మోసగిస్తున్నారని చెప్పారు. గుడ్డు చప్పుడు కాకుండా పాఠశాలలో విక్రయించిన పుస్తకాలను విద్యార్థుల ఇండ్లకు నేరుగా రాత్రిపూట డోర్ డెలివరీ చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయని చెప్పారు. ?అకౌంటెంట్ బాలవర్ధన్ రెడ్డిపై కుల వివక్ష చూపినట్లు ఆరోపణలు రావడంతో, ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ?? అనంతరం టీఎస్ఎమ్మెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహేబ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య లు మాట్లాడుతూ తాండూరు పట్టణం లో ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న ఇతర ప్రైవేటు పాఠశాలలు, బుక్ స్టాల్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

? ఈ కార్యక్రమంలో తాండూరు ఇంచార్జ్ మొహమ్మద్ సాధిఖ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కే. చంద్రయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జియో నెట్వర్క్‌లో అంతరాయం..స్థంబించిన డేటా... కాల్స్

**పట్టించుకోని జియో నెట్వర్క్ యాజమాన్యం**

**ఆందోళన చెందుతున్న జీయో వినియోగదారులు**




**తలకొండపల్లి జూలై02 (ప్రజాజ్యోతి)** దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ టెలికం రిలయన్స్ జియో సేవల్లో తలకొండపల్లి మండలంలో వరసగా అంతరాయాలు ఏర్పడుతుంది .మండలంలోని రాంపూర్, సంగాయిపల్లి, చంద్రధన,జంగారెడ్డి పల్లి,మెదక్ పల్లి తదితర గ్రామాలలో గత వారం రోజుల నుండి జియో నెట్‌వర్క్‌లో సమస్యలు తలెత్తాయి.దీంతో జియో యూజర్లు నెట్‌వర్క్ రావట్లేదంటూ సోషల్ మీడియాలో వరుస పోస్టులు పెడుతున్నారు.జియో సేవల నుండి ఇతర నెట్వర్క్‌లకు కస్టమర్లు వరసగా పోర్ట్ పెడుతున్నట్లు తెలుస్తుంది.ముఖ్యంగా గత వారం రోజుల నుండి జియో సేవలో అంతరాయం ఏర్పడినట్లు వినియోగదారులు చెబుతున్నారు.జియో నెట్వర్క్ సంబంధించిన అధికారులకు ఫిర్యాదు చేసిన యాజమాన్యం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం పట్ల వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జీయో నెట్వర్క్‌లో డేటా..కాల్స్ వంటి సమస్యలు తీరడం లేదని జియో కస్టమర్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొంతమంది వినియోగదారులు సిగ్నల్ లేదని మొబైల్ ఇంటర్నెట్ సమస్యలు ఏర్పడుతున్నట్లు జియో ఫైబర్ లో సమస్యలు నివేదించినట్లు వారు తెలిపారు.ఆయా గ్రామాల పలువురు నాయకులు జియో అధికారులతో మాట్లాడి జియో నెట్వర్క్ లో ఏర్పడుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.లేనియెడల సంబంధిత అధికారులకు విన్నయించి జియో నెట్వర్క్ పై చర్యలు తీసుకునే విధంగా చూస్తామని హెచ్చరించారు.

## అర్హులు ఎవరు ఓటు హక్కును కోల్పోవద్దు

**సర్పంచ్ బాసాని బుచ్చిరెడ్డి**

**ఓటరు జాబితా సవరణకు అంతా సహకరించాలి**



**యాచారం, జులై 02 (ప్రజాజ్యోతి):** ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణకు అంతా సహకరించాలని సర్పంచ్ భాషని బుచ్చిరెడ్డి చెప్పారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా గురువారం గున్గల్ లో 53, 54, 55 బూత్ లలో సర్పంచ్ బుచ్చిరెడ్డి, తహసిల్దార్ అయ్యప్ప ఇంటింటా తిరిగి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఓటర్ల ఫారాలను ఎలా నింపాలో తెలియజేస్తూ పలు సూచనలు చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ.. అనర్హులు ఎవరు ఓటరు జాబితాలో నమోదు కాకుండా అర్హులంతా నమోదయ్యేలా అర్హులు ఎవరు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేలా సర్ ప్రక్రియ దోదపడుతుందన్నారు. ఫారాలను సేకరించడానికి బిఎల్వోలు ఇళ్లను సందర్శిస్తారని చెప్పారు. రెండు పారాలలో బిఎల్వో లు ఒక ఫారాన్ని ఓటర్ల వద్దే ఉంచి మరోపారాన్ని సేకరిస్తారని చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శోభారాణి, గ్రామ రెవెన్యూ అధికారి లక్ష్మణ్ మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత



**తలకొండపల్లి జూలై02 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పాతకోటతాండలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్మిస్తున్న పూర్తి ఇండ్లు,అసంపూర్తి ఇండ్లు నిర్మాణంలో భాగంగా పాతకోటతాండ గ్రామపంచాయతీకి చెందిన పాత్లావత్ సక్రియ ఇంటి నిర్మాణానికి రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మ న్ ఉప్పల వెంకటేష్ తమ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గురువారం పేదింటి నిర్మాణానికి ఇటుక అందజేయడం.ఈ సందర్భంగా సహాయం పొందిన నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి.ధర్మ నాయక్,ఉప సర్పంచ్ కే.గోపి నాయక్,మాజీ సర్పంచ్ అలివేలు జీర్యా,సీనియర్ నాయకులు పి.శ్రీను,వార్డు సభ్యులు సుశీల గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## దేవుని పడకల్‌లోని మహమ్మద్ ఖాన్ చెరువు వద్ద కల్వర్టు నిర్మాణం



**తలకొండపల్లి జూలై02 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో ఉన్న మహమ్మద్ ఖాన్ చెరువు అలుగు వద్ద సరైన కల్వర్టు లేక గ్రామ రైతులు గత మూడు సంవత్సరాల నుండి వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ తెలిపారు.గ్రామ రైతుల కోసం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ రెండు గూనలను ఎర్పాటు చేసి గురువారం కల్వర్టు నిర్మాణం చేయడం జరిగింది.ఈ సందర్భంగా అటుగా వెళ్లే రైతులందరూ వర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్వామి గౌడ్,కాడమోని రాము,అంబటి కృష్ణయ్య,కానుగుల మాధవి మల్లేష్,రాజమోని జ్యోతి లక్ష్మయ్య,మద్దూరి మాధవి మహేష్,రాజమోని మంజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# కొత్తపల్లి వాటర్ ట్యాంక్ లో మంచినీటిని పరిశీలించిన ఎంపీ ఓ

గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మంచి నీటిని అందేలా చూస్తామని గ్రామ స్థానిక సర్పంచ్ జంబుల రజిత నరసింహులు

రెండు వాటర్ ట్యాంకులు బ్లీచింగ్ పౌడర్ తో గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా క్లీన్ చేయడం జరిగింది ఉపసర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్

గ్రామ ప్రజలు తాగునీటి విషయంలో ఎలాంటి ఆందోళన చెందొద్దు గ్రామపంచాయతీ సెక్రటరీ సురేందర్







చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జులై 02 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామ వాటర్ ట్యాంక్ లో మిషన్ భగీరథ మంచినీటిలో కలుషితమైన కోడి ఈకలు మాంసం మొదలు పెద్ద పురుగులతో కూడిన మంచినీటిని చూసిన గ్రామస్తులు భయాందోళన కు చెందిన విషయం గ్రామపంచాయతీ స్థానిక సర్పంచ్ రజిత నర్సింలు, పంచాయతీ సెక్రెటరీ సురేందర్, ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్ వెంటనే వాటర్ ట్యాంక్ దగ్గరికి చేరుకొని పెట్టి అపశు భ్రంగా ఉన్న వాటర్ ను తాగొద్దని అక్కడున్న ప్రజలకు గ్రామంలో ఉన్న వివిధ వాట్సాప్ గ్రూప్ల ద్వారా తెలియజేశారు.ఇట్టి విషయం వైరల్ కావడంతో విషయం తెలుసుకున్న మండల అధికారులు సమస్యపై స్పందించిన అధికార యంత్రాంగం చౌడాపూర్ మండల్ కొత్తపల్లి గ్రామంలో గురువారం ఉదయం మిషన్ భగీరథ నీళ్లలో వచ్చిన పురుగులు మరియు చెత్త విషయం గురించి గ్రామ ప్రజలు ఆందోళన చెందిన విషయం తెలియడంతో అట్టి విషయాన్ని తెలుసుకున్న మండల నాయకులు మరియు ఎంపీ ఓ శ్రీనివాస్ రెడ్డి కొత్తపల్లి గ్రామానికి వెళ్లి మిషన్ భగీరథ ట్యాంకుల ను సందర్శించారు.పురుగులు రావడం మరియు చెత్త రావడంపై గ్రామ ప్రజలను మరియు గ్రామ పంచాయితీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.సమస్యపై సమగ్ర వివరణను ఇవ్వాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదని స్థానిక సర్పంచ్ రజిత నర్సింలు అని అన్నారు.సమస్యను వెంటనే గుర్తించి ఉదయాన్నే వాటర్ ట్యాంకులను మళ్లీ క్లీన్ చేయించి జనాలు పట్టుకున్న వాటర్ ని వాడుకోకుండా గ్రామ ప్రజలు ఆందోళన చెందకుండా దగ్గర ఉండి ట్యాంకుల బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయించి పనులను పర్యవేక్షించాడని గ్రామ ప్రజలకు తెలియజేశాడు.అంతేకాకుండా ఈ వర్షాకాలం సమయంలో ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంచినీటిని వేడి చేసుకుని త్రాగాలని అదేవిధంగా పారిశు ధ్యం పై శ్రద్ధ వహించాలని తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని సూచించాడు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాకాల్ పల్లి చంద్ర శేఖర్,ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,మరికల్ శివకుమార్,నర్సింలు,మల్కాపూర్ సర్పంచ్ రామాంజనేయులు గ్రామ వార్డు మెంబర్లు పంచాయతీ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# బోథ్‌లో ఘనంగా రైతు భరోసా సంబరాలు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రైతు పక్షపాతి

9 రోజుల్లో 9000 వేల కోట్లు రైతు భరోసా విడుదల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాల సందర్భంగా బోథ్ పట్టణంలో రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారుఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. రైతులకు సబ్సిడీపై పత్తి విత్తనాలు, కందుల విత్తనాలు, సోయాబీన్ విత్తనాలు అందించడంతో పాటు స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, స్ప్రేయర్లు, ఉద్యానవన పథకాల ద్వారా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని పేర్కొన్నారు అంతేకాకుండా రైతులు పండించే ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు చేయడం, రైతు రుణమాఫీ అమలు చేయడం, రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,బోథ్ మండల అధ్యక్షుడు మెరుగు భోజన్న, రాష్ట్ర టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కుర్మే మహేందర్,బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి,ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,మాజీ బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహా దాస్ మాజీ



ఎంపీటీసీ చాట్ల ఉమేష్,బోథ్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాజు రెడ్డి,మాజీ డైరెక్టర్ అబ్రార్,ఆత్మ డైరెక్టర్లు అబుద్, రహీమొద్దీన్, కుచ్లపూర్ ఉప సర్పంచ్ అరుణ్ రెడ్డి,సీనియర్ నాయకులు మొహమ్మద్,హసీబ్,ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ కన్వీనర్ అనుపట్ల సంజీవ్, అచ్యుతానంద రెడ్డి, బీరం రవి,గడ్డల నారాయణ,భీమా భూచన్న,బోథ్ నియోజకవర్గ మాజీ అధికార ప్రతినిధి యండి సద్దాం,జగన్,షేక్ షకీర్,మారుతి తదితరులు ఉన్నారు

## బాసర ఆలయంలో చోరీ చేసిన దొంగ పట్టివేత -

### వెండి కిరిటం రికవరీ – పోలీస్ ఆపరేషన్ సాగింది ఇలా !

**అదిలాబాద్ :** బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో జరిగిన సంచలన దొంగతనం కేసును నిర్మల్ జిల్లా పోలీసులు కేవలం 10 రోజుల్లోనే ఛేదించారు. నిందితులను అరెస్ట్ చేసి వెండి కిరీటం స్వాధీనం చేసుకున్నారు.తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నిర్మల్ జిల్లా బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో జరిగిన సంచలన దొంగతనం కేసును జిల్లా పోలీసులు అత్యంత చాకచక్యంగా, వేగవంతంగా ఛేదించారు. కేవలం 10 రోజుల్లోనే ఈ కేసును క్లోజ్ చేసి, భక్తులలో ఉన్న ఆందోళనను దూరం చేశారు. ఈ కేసులో ఇద్దరు మోస్ట్ వాంటెడ్ అంతర్‌జిల్లా దొంగలతో పాటు, దొంగిలించిన సొత్తును దాచిపెట్టిన మరో రిసీవర్‌ను పోలీసులు గురువారం నాడు అరెస్ట్ చేశారు. వారి నుంచి దొంగిలించిన అమ్మవారి వెండి కిరీటంతో పాటు సుమారు 1.48 కిలోల వెండి సొత్తును రికవరీ చేసినట్లు నిర్మల్ జిల్లా పోలీస్ యంత్రాంగం అధికారిక పత్రికా ప్రకటనలో వెల్లడించింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల జూన్ 22వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత గుంటూరు జిల్లాకు చెందిన పల్లపు ఏడుకొండలు, నిజామాబాద్ జిల్లాకు చెందిన గైని కిరణ్ అలియాస్ రామకృష్ణలు ఆలయ గోడదూకి లోపలికి చొరబడ్డారు. గర్భాలయ గేటు తాళాలు పగులగొట్టి అమ్మవారి వెండి కిరీటం, హుండీని దొంగిలించారు. అనంతరం హుండీలోని సుమారు రూ.16,000 నగదును తీసుకుని, వెండి కిరీటాన్ని రెండు భాగాలుగా విడదీశారు. ఎవరికీ అనుమానం రాకుండా ఆలయం వెనుక వైపు ఉన్న వ్యాస గుహ గుట్టల పైనుంచి పరారై, మరుసటి రోజు ఉదయం సామాన్య భక్తుల వలె రైల్వే స్టేషన్‌కు చేరుకుని అక్కడ నుంచి పారిపోయారు.దొంగిలించిన వెండి కిరీటాన్ని విక్రయించేం దుకు నిజామాబాద్‌కు చెందిన కోడామ ఆనంద్ అనే వ్యక్తి సహాయంతో మహారాష్ట్రలోని నాందేడ్‌కు తరలిస్తుండగా పోలీసులు పక్కా స్కెచ్ వేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు కాచిగూడ?నాగర్సోల్ రైలులో ప్రయాణిస్తున్న ముగ్గురు నిందితులను బాసర రైల్వే స్టేషన్ వద్ద సీసీఎస్, లోకల్ పోలీసులు ఉమ్మడిగా దాడి చేసి గురువారం అదుపులోకి తీసుకున్నారు.ఈ నిందితుల హిస్టరీని పరిశీలిస్తే వీరు వృత్తిపరమైన ప్రమాదకర దొంగలుగా తేలింది. రైల్వే రవాణా సౌకర్యం సులభంగా ఉన్న ప్రాంతాల్లోని దేవాలయాలనే వీరు టార్గెట్ చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీరిలో ఎ1 నిందితుడు పల్లపు ఏడుకొండలుపై గతంలో వివిధ పోలీస్ స్టేషన్లలో సుమారు 25 దొంగతనం కేసులు ఉండగా, ఎ2 నిందితుడు గైని కిరణ్‌పై 20 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

## యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డులో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చోటు ఏది

నువ్వు చంద్రబాబు ఆంధ్ర బానిసవు

యాదాద్రి నర్సన్న సాక్షిగా నిరూపితమైంది

రేవంత్ ఇదేం బానిసత్వం....బిటిటిడి తరహాలో సలహా మండలి ఏర్పాటు చేయాలి

బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి



**భువనగిరి :** తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్లుగా గతంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి డివిజన్ ఇన్చార్జిగా ఉన్న చింతల వెంకటేశ్వర రెడ్డి నాయకత్వంలో ఆరోజు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కూర్చొని సంవత్సరంలో ఏర్పాటు చేసిన బోర్డు సభ్యుల నియామకంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం మందిని నియమిస్తే, ?గురు సభ్యులను చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బోర్డు సభ్యులుగా తీసుకోవడం జరిగింది.ముగ్గురు సభ్యులు భువనగిరి నుంచి ఒకరు యాదగిరిగుట్ట నుంచి తీసుకోవడం జరిగింది ఈరోజు ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఒక్కరికి కూడా అవకాశం కల్పించకపోవడం అత్యంత బాధాకరమని చింతల వెంకటేశ్వర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వం డబ్బున్న బడా నాయకులకు అవకాశం కల్పించారు నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు లోకల్ వాళ్లకు ఒక్కరు కూడా అవకాశం కల్పించలేదని విమర్శించారు.ఆరోజు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారితో కూర్చొని బోర్డు ఏర్పాటు చేశారు ఈ విషయం అప్పటి కాంగ్రెస్ నాయకులకు అందరికీ తెలిసేది సామాన్య మానవులకు సామాన్య కార్యకర్తలకు అవకాశం కల్పించారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెను వెంటనే స్పందించి, ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి మరో ఆరుగురిని యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమించాలని ఃఖీూ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.చరిత్రలో స్థానికులకు ధర్మకర్తల మండలిలో స్థానం కల్పించకపోవడం ఇదే మొదటిసారి.. ఇది చాలా బాధాకరమని ఆయన అన్నారు.

## అత్యాచారం.. నిందితుడు రిమాండ్ కు తరలింపు




**యాచారం, జులై 02 (ప్రజాజ్యోతి):** మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని పోలీసులు రిమాండ్ కు తరలించారు. గురువారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికపై రెడ్డమోని మహేష్ అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డారంటూ కుటుంబీకులు ఫిర్యాదు చేశారని చెప్పారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు మహేష్ ను ఫోక్సొ చట్టం కింద అరెస్టు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సిఐ వెల్లడించారు.

## రంగారెడ్డి జిల్లా డీసీసీ కార్యదర్శిగా పెండ్లిమడుగు వంశీ గౌడ్ నియామకం..!



**కొత్తూర్ జులై 02 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గంలోని సంగెం గ్రామానికి చెందిన యువ కాంగ్రెస్ నాయకుడు పెండ్లిమడుగు వంశీ గౌడ్ ను జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శిగా నియమించారు. పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ, గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న వంశీ గౌడ్‌కు పార్టీ గుర్తింపు లభించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆయనకు ఈ పదవి రావడం పట్ల సంగెం గ్రామం సహా షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వంశీ గౌడ్ మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ తరఫున నిరంతరం పోరాడుతానని, పార్టీ తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.వంశీ గౌడ్ నియామకం నేపథ్యంలో సంగెం గ్రామంతో పాటు షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి ఆయన సేవలు మరింత ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కన్మన్ కల్వ గ్రామంలో ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకల్ పల్లి చంద్రశేఖర్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** జూలై 02 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కన్మన్ కాల్వ గ్రామాలో గౌరవ నియులు పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పోలింగ్ 161. 162 బూత్‌లో,మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ చేయడం జరిగింది.పారంలో తప్పులు లేకుండా పిల్ చేయాలనీ బి ఎల్ ఓ మరియు బి ఎల్ ఎ రమేష్,శ్రీకాంత్ లకు చూచనలు చేయడం జరిగింది.ప్రజలకు అవగాహన కల్పించదాం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాకల్ పల్లి చంద్రచంద్రశేఖర్,మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి,ఆత్మ డైరెక్టర్,రాజేందర్ రెడ్డి,సలీమ,కన్మన్ కల్వ స్థానిక సర్పంచ్ కృష్ణవేణి రాజు,మల్కాపూర్ సర్పంచ్ లావణ్య రామాంజనేయులు,ఉపసర్పంచ్ మణెమ్మ మరియు,వార్డు సభ్యులు కటికే రాజు మరియు ముఖ్య నాయకులు మరికల్ కమిటీ అధ్యక్షులు నడిమిటి శివకుమార్,ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,రాము,మల్కాపూర్ శేఖర్ గ్రామనాయకులు శివ,మల్లేష్,శ్రీను,దస్తగిరి,రాములు కర్నె,రాజు కారోబార్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు సర్పంచుల సంఘం అధ్యక్షుడుగా పురుషోత్తంరెడ్డి



తాండూరు జులై 2 ప్రజా జ్యోతి: – తాండూరు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా వీర రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ పురుషోత్తం రెడ్డి ని పలు గ్రామాలకు చెందిన సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం రోజు తాండూరు పట్టణంలోని ఓ ప్రత్యేక రీసెర్చ్ లో జరిగిన సర్పంచుల సమావేశంలో రాజకీయాలకు అతీతంగా సర్పంచ్ గారి సంఘం ఎన్నికలు నిర్వహించారు. దీంతో వీర రెడ్డి పల్లి సర్పంచ్ ను అందరూ సర్పంచ్ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచుల సమస్యలతో పాటు రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళ్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షుడు, కరన్కోట్ సర్పంచ్ రాజ్ కుమార్, చంద్రవంచ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, తదితర గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.